01ATP06F_01ATP06F.qxd 06-12-2023 PM 11:28 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
గురువారం 07 డిసెంబర్ 2023 పేజీలు : 04

# భావితరాలకు ఆదర్శప్రాయుడు డా.బిఆర్.అంబేద్కర్

## - జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి



నివాలులు అర్పిస్తున్న జిల్లా కలెక్టర్ గౌతమి, జడ్పి చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, ఇతర ప్రజా ప్రతినిధులు



నివాళులు అర్పిస్తున్న సోషల్ వెల్ఫేర్ జెడి మధుసూధన్‌రావు, ఉద్యోగులు

**అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 6 ప్రభాతవార్త**

భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బిఆర్.అంబేద్కర్ భావితరాలకు ఆదర్శప్రాయుడని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి పేర్కొన్నారు. భారతరత్న డాక్టర్ బిఆర్.అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా బుధవారం అనంతపురం నగరంలోని జిల్లా పరిషత్ కార్యాలయం ఎదురుగా ఉన్న బిఆర్.అంబేద్కర్ విగ్రహ్యానికి జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, ఆర్టిఓ జోనల్ చైర్మన్ మంజుళ, అహుడా చైర్మన్ మహాలక్ష్మిశ్రీనివాస్ తదితరులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. బిఆర్.అంబేద్కర్ లాంటి గొప్ప వ్యక్తి భారత గడ్డపై ఉండడం గర్వకారణం అన్నారు. బిఆర్.అంబేద్కర్ ఇచ్చిన గొప్ప ఎనలేని సంపద అయిన రాజ్యాంగం వల్లనే మనమంతా ప్రజాస్వామ్యంలో బలంగా నిలబడగలిగామన్నారు. ప్రాథమిక హక్కులు, అన్ని అంశాల్లో మార్పులు చేసుకోవాల్సిన అవసరం లేని విధంగా ఎంతో ముందు చూపుతో రాజ్యాంగాన్ని రూపొందించడం జరిగిందన్నారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించామన్నారు. ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ డిడి మధుసూధన్‌రావు, బిసి వె ల్ఫేర్ డిడి కుష్బుకొఠారి, రెసిడెన్షియల్ స్కూల్ కన్వీనర్ మురళీకృష్ణ, అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ రామ్మోహన్, సోషల్ వెల్ఫేర్ జిల్లా కార్యాలయం పర్యవేక్షకులు వెంకటలక్ష్మి, అన్వర్, గోవిందమ్మ, రాజేష్, ఉద్యోగులు, వివిధ కార్పోరేషన్ చైర్మన్లు, వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని అందించిన గొప్ప మేధావి అంబేద్కర్ ...ప్రభుత్వ విప్ కాపు



రాజ్యాంగాన్ని అందించిన గొప్ప మేధావి అంబేద్కర్...ప్రభుత్వ విప్ కాపు

**రాయదుర్గం రూరల్, డిసెంబర్ 06 ప్రభాతవార్త:**

భారతదేశానికి అద్భుతమైన రాజ్యాంగాన్ని అందించిన గొప్ప మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి కొని యాడారు. బుధవారం రోడ్లు భవనాలశాఖ అతిధి గృహంలో ప్రభుత్వ విప్ కాపు ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం నిర్వహిం చారు. పార్టీ నాయకులతో కలిసి మహనీయుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు వెలకట్టలేనివని తెలిపారు. సమాజంలో అన్ని కులాలు, మతాలు స్వేచ్ఛగా జీవించే హక్కు కల్పించాలని పేర్కొన్నారు. యువత అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకెళ్లాలని సూచించారు. ఆయన అడుగుజాడల్లోనే ప్రతిఒక్కరు నడవాలని పేర్కొన్నారు. అంబేద్కర్ స్ఫూర్తి, ఆలోచన, ఆశయాలను ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్నాడని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి గౌని ఉపేంద్రారెడ్డి, మున్సిపల్ వైస్ ఛైర్మెన్లు వలీబాషా, శ్రీనివాస్‌యాదవ్, మార్కెట్ యార్డు వైస్ ఛైర్మెన్ శ్రీనివాసులు, పాల శ్రీనివా సులు, వైకాపా నాయకులు డిష్ గోవిం దు, ఎన్‌టటి సిద్దప్ప తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తుఫానుకోసం అనంత అన్నదాతల ఎదురు చూపులు

- ❖ కోస్తాలో తుఫాను వస్తే.. అనంతలో వర్షాలు వస్తాయని అన్నదాతల నమ్మకం
- ❖ వర్షాభావంతో తీవ్ర ఇక్కట్లకు గురవుతున్న రైతులు
- ❖ అటు ఖరీఫ్.. ఇటు రబిలోనూ భారీ నష్టం
- ❖ రబిలో 30 శాతంపైగా భూములు వర్షం లేక బీడు భూములుగానే మిగిలాయి
- ❖ ప్రభుత్వ సాయం కోసం ఎదురు చూపులు



బీడు భూముల్లో మేత కోసం జీవాలు అగచాట్లు..



వేరుశనగ పంట ఎండిపోవడంతో భూమి నుంచి పూర్తిగా తొలగించిన దృశ్యం



బీడు భూములుగా ఇలా దర్శనమిస్తున్న భూములు ఎన్నో



తగిన వర్షం లేక ఎండిపోయిన పంటను తీసివేస్తున్న దృశ్యం

**అనంతపురం, డిసెంబర్ 6 ప్రభాతవార్త బ్యూరో**

అనంతపురం జిల్లాలో రైతులు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారు. తీవ్ర వర్షాభావంతో ఈ ఏడాది అటు ఖరీఫ్‌లోనూ, ఇటు రబిలోనూ భారీగా నష్టపోయారు. వర్షాలు రాక ప్రస్తుతం రబిలో కూడా వర్షం కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి నెలకొంది. గత రెండు మూడు రోజులుగా తుఫాను ప్రభావంతో కోస్తా జిల్లాల్లో భారీ వర్షాలు వచ్చి అక్కడ పంటలు భారీగా దెబ్బతిన్న పరిస్థితులు నెలకొన్నాయి. అదే తుఫాను ప్రభావం ఎక్కువైతే రాయలసీమ ముఖ్యంగా అనంతపురంజిల్లాలో వర్షాలు వస్తాయని తద్వారా దెబ్బతింటున్న వర్షాధార పంటలను కాపడుకోవచ్చని అన్నదాతల ఆశలు. అయితే మంగళవారం కానీ, బుధవారం కానీ అనంతపురం జిల్లాలో తుఫాను ప్రభావం వల్ల వర్షాలు ఏమీ రాలేదు. బుధవారం అయితే భాగా ఎండలు కాచి వర్షాం రాని పరిస్థితి నెలకొంది. అనంతపురం జిల్లాలోని 31 మండలాల్లో దాదాపు 38 శాతం పంటలు వేయలేదు. 1.20లక్షల హెక్టార్లకుగాను 45 వేల హెక్టార్లు మాత్రమే రబిలో సాగు అయింది. పప్పుశనగ, వేరుశనగ, జొన్న, మొక్కజొన్న వరి పంటలు వేశారు. పప్పుశనగ సాధారణంగా 60వేల హెక్టార్లలో వేయాల్సి ఉండగా 25వేల నుంచి 30వేల హెక్టార్లలో మాత్రమే పంటలు వేశారు. మిగతా భూమి అంతా వర్షం రాక పంటలు వేయలేదు. రబిలో పంటలు వేసిన పప్పుశనగ, జొన్న తదితర పంటలు వేసిన రైతులు వర్షం కోసం ఎదురు చూస్తున్నారు. అనంతపురం జిల్లాలోని 31 మండలాలకుగాను గత జూన్ ను ంచి సెప్టెంబర్ వరకు 319 మి.మీ.వర్షం పడాల్సి ఉండగా 247 మి.మీ వర్షంకురిసింది. అంటే ఖరీఫ్‌లోనే 22 శాతం తక్కువ బడింది. ఖరీఫ్ ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటి వరకు సగటున 449 మి.మీ. వర్షం పడాల్సి ఉండగా 287 మి.మీ వర్షం పడింది. అంటే 36శాతం వర్షం తక్కువ కురిసిందని చెప్పవచ్చు. జులై, సెప్టెంబర్, నవంబర్ నెలలో ఓమోస్తారు వర్షంకురిసినా మిగతా నెలల్లో వర్షం రాకపోవడంతో ఖరీఫ్‌తోపాటు రబిలో కూడా వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నాలుగేళ్లపాటు మంచి వర్షాలు పడ్డాయి. కొన్ని సందర్భాల్లో వర్షాలు ఎక్కువై పంట నష్టం ఎక్కువగా జరిగిన సందర్భాలు ఉన్నాయి. ఈ ఏడాది వర్షం రాక వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. భూ గర్భ జలం మెండుగా ఉండటం వల్ల బావులు బోర్ల కింద పంటలు, పండ్లతోటలకు ఇబ్బంది లేదని చెప్పవచ్చు. అయితే వర్షాధార పంటలకే ఎక్కువ సమస్యగా ఉంది. ఈ నేపథ్యంలో జిల్లాలోని 31 మండలాల్లో 28 మండలాలను కరువు మండలాలుగా ప్రభుత్వం ప్రకటించింది. యల్లనూరు, బొమ్మనహాళ్, బెలుగుప్ప మండలాలు మాత్రం కరువు మ ండలాల జాబితాలో లేవు. ఖరీఫ్‌లో వేరుశనగ, ఆముదం, పత్తి సాగు చేసిన రైతులు ఎక్కువగా నష్టపోయారు. కంది పంట ఓ మోస్తారు ఉన్న దిగుబడి రాని పరిస్థితి నెలకొన్నాయి. ఖరీఫ్‌లో 2,65,000 హెక్టార్లలో పంటలు వేస్తే.. దాదాపు 2 లక్షల హెక్టార్లలో పంట నష్టం జరిగింది. ఈ పరిస్థితుల్లో ఒకవైపు పంట నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడి లాంటివి ఇచ్చి న్యాయం చేయాలని రైతులు, రాజకీయ పార్టీలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయి. అదే సమయంలో పంట నష్టాన్ని అంచనా వేసి తగిన నివేదికలు పంపే విషయంలో అధికార యంత్రాంగం కూడా కసరత్తు చేస్తోంది. ప్రభుత్వం స్పందించి తగిన రీతిలో వర్షాభావంతో నష్టపోయిన అన్నదాతలను ఆదుకోవడానికి ఇన్‌పుట్ సబ్సిడి, పంటల భీమా పరిహారం ఇతరాత్ర చర్యల ద్వారా తగిన న్యాయం చేస్తుందని ఆశిద్దాం.

# గ్రామ స్వరాజ్యాన్ని తుంగలో తొక్కిన వైఎస్ జగన్

## స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసిన వైకాపా సర్కార్ - టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకట ప్రసాద్




మాట్లాడుతున్న కందికుంట వెంకట ప్రసాద్

**కదిరి టౌన్, డిసెంబర్ 6 ప్రభాతవార్త**

మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తుంగలో తొక్కుతున్నారని టిడిపి నియో జకవర్గ ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఆరోపించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ....స్థానికసంస్థలను వైకాపా సర్కార్ నిర్వీర్యం చేసిందని, టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకటప్రసాద్ విమర్శించారు. గ్రామాల అబివృద్ధికి సర్పంచుల శంఖారావం డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ బుధ వారం పట్టణంలోని తాయి గ్రాండ్‌లో ఆంధ్రప్రదేశ్ పంచాయితీ రాజ్ ఛాంబర్ తరుపున నిర్వహిస్తున్న సమావేశంలో ఆయన పాల్గొని మద్దతు పలికారు. వైపాకా సర్కార్ అధికారంలోకి వచ్చి నాలుగున్నర సంవ త్సరాలు అవుతు న్నా స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులను పట్టించు కోలేదని ఆరోపించారు. గత సార్వ త్రిక ఎన్నికల్లో పెద్ద ఎత్తున మద్దతు పలికిన వారిని విస్మ రించార న్నారు. జగన్ ప్రభుత్వంలో గ్రామ స్వరాజ్యం సాకారం అవుతు ందని, పెద్ద ఎత్తున నిధులు వస్తాయన్న ఆలోచనతో ప్రభుత్వ ఏర్పాటుకు సహాయ సహ కారాలు అందించారని, తదుపరి మున్సిపల్, ఎంపిటిసి, జడ్పిటిసి, సర్ప ంచు ఎన్నికల్లో పోటీ చేయడానికి పెద్ద ఎత్తున ముందుకు వచ్చారని 50 శాతం ఓట్లు, 151 సీట్లు బలమైన ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం మెడలువంచి నిధులు తీసుకొస్తారని ఆశించిన స్థానిక ప్రజా ప్రతినధులు ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారని విమర్శించారు. రాష్ట్రాన్ని కాపాడాల్సిన హక్కులు కానీ, నిధులు తీసు కురావడంలో కావచ్చు, ప్రయత్నం చేయడం లేదని ఆరోపణలు గుప్పించారు. ఈ విషయం స్థానిక ప్రజా ప్రతినిధులకు భాగా అర్థమైం దన్నారు. సర్పంచు, కౌన్సిలర్లు, గ్రామ/వార్డు పరిధి లో నెలకొన్న సమస్యలను పరిష్కరిం చలేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. కొత్తగా ఎన్నికైన వారు ఆవే దన వ్యక్తం చేస్తు న్నారని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. గతంలో రాజ కీయ అణిచితితో మున్సిపాలిటీలో 14, 15వ ఆర్థిక ప్రణాలిక సంఘం మిగి లిన నిధులు రోడ్లకు కేటాయించడంతో వార్డుల్లో నెలకొన్న సమస్యలు పరి ష్కరించలేక పోయామన్నారు. కేంద్ర ప్రభుత్వంతో సహేతుకంగా ఉంటూ రార్ష్టనికి నిధులు తీసుకురావడంలో విఫలం అయ్యారని ఆరోపించారు. అంతేకాదు బటన్ నొక్కడానికి నిధులను మళ్లిస్తు న్నారని, మహాత్మా గాంధీ కలలు గన్న గ్రామ స్వరాజ్యాన్ని తుంగలో తొక్కిన చరిత్రలో నిలిచిన ఏకైక ప్రభుత్వం వైకాపా ప్రభుత్వం అని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# జగన్‌రెడ్డిని ఓడిస్తేనే అంబేద్కర్ రాజ్యాంగానికి విలువ ... కాలవ





భారీ ర్యాలీ నిర్వహిస్తున్న తెదేపా, ఎంఆర్‌పిఎస్ నాయకులు, మాట్లాడుతున్న మాజీ మంత్రి కాలవ

**రాయదుర్గం, డిసెంబర్ 06 ప్రభాతవార్త:**

రాష్ట్రంలో జగన్‌రెడ్డిని ఓడిస్తేనే అంబేద్కర్ రాజ్యాంగ ధర్మాలను రక్షించుకోగలమని మాజీ మంత్రి, టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా బుధవారం ఆయ న టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎంఎస్ రాజుతో కలిసి పట్టణంలోని మొలకాల్మూరు రోడ్డులో ఉన్న అంబే ద్కర్ విగ్రహానికి పూలమాల ల వేసి నివాళులు అర్పించారు. దళిత శంఖా రావం కార్యక్రమంలో భాగంగా అక్కడి నుండి వినాయక సర్కిల్ మీదుగా ఎన్టీఆర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహా నికి నివాళులు అర్పించారు. అనంతరం సీతారామాంజనేయ కళ్యాణ మండ పంలో ఏర్పాటు చేసిన దళిత శంఖారావం సభలో కాలవ ప్రసంగించా రు. జగన్‌మోహన్‌రెడ్డి నిరంకుశ పాలనలో దళితులపై అనేక వరుస దాడులు జరిగాయన్నారు. కరోనా కష్టకా లంలో మాస్కులు పంపిణీ చేయమని కోరిన అనిస్థిసియా డాక్టర్ సుధాకర్‌ను అన్యాయంగా వైసిపి ప్రభుత్వం పొట్టనపెట్టు కుందన్నారు. నడిరోడ్డులో సుధాకర్‌ను వైసిపి ప్రభుత్వం చిత్రహింసలకు గురి చేసింద న్నారు. అంబేద్కర్ రాజ్యాంగం అమలులో ఉన్న రాష్ట్రంలో ఉన్నా మా? రాజారెడ్డి రాజ్యాంగం ఉనికిలో ఉన్న ప్రాంతంలో ఉన్నామో ఆలోచనా చేయాలని దళిత మేధావులకు ఆయన విజ్ఞప్తి చేశారు. చంద్రబాబు ప్రవేశపె ట్టిన అంబేద్కర్ పేరును మార్చాడని కాలవ మండిపడ్డారు. తెలు గుదేశం ప్రభుత్వంలో ఎస్సీల కోసం భూ కొనుగోలు పథకంలో భాగంగా రాయదుర్గం నియోజకవర్గంలో అనేక మంది దళితులకు భూములను కేటా యించామని గుర్తు చేశారు. ఎస్సీలకు రాయితీ వాహనాలు, స్వయం ఉపాధి పథకాలకు వైసిపి మంగళం పాడిందని దుయ్యబట్టారు. రాయదుర్గం ఎమ్మె ల్యే కాపు రామచంద్రారెడ్డి నాలుగున్నరేళ్లలో ఎంతమంది దళితులకు రాయితీ రుణాలు ఇప్పించాడో, ఎంతమందికి వాహనాలు, భూములు కొని చ్చాడో చెప్పాలని సూటిగా ప్రశ్నించారు. దళితుల అభ్యున్నత కోసం వైసిపి ప్రభు త్వం ఏమి చేసిందన్నారు. సామాజిక సాధికార బస్సు యాత్ర రాయ దుర్గం లో తూతూ మంత్రంగా సాగిందన్నారు. తనను తిట్టడానికే యాత్ర పెట్టారని ఆరోపించా రు. తొడలు కొట్టడానికి, మీసం తిప్ప డానికే యాత్ర పెట్టారని ఆరోపిఒచారు. తొడలు కొడ్డడానికి, మీసం తిప్పడానికి ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి మంత్రి గుమ్మనూరు జయరామును పిలిపించాడన్నారు. కాపునకు తొడ కొట్టడం, మీసం తిప్పడం చేతకాదా అని కాలవ నిలదీశారు. సామాజిక సాధికార బస్సు యాత్ర కోసం వైసిపి నాయకులు పెద్ద ఎత్తున కర్ణాటక మద్యాన్ని రాయ దుర్గంలో ఏరులై పారించారన్నారు. ఇక్కడి తేరు బజారును బీరు బజారుగా ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి మార్చాడని దుయ్యబట్టారు. ఒళ్లు దగ్గర పెట్టుకొని, సభ్యత సంస్కారంతో మాట్లాడాలని ఎమ్మెల్యే కాపు నకు హితువు పలికారు. తాను నిరంతరం ప్రజల సమస్యల కోసం, రైతు బాగుకోసం పోరాడుతాన్నానని తెలిపారు. పంటలు నష్టపోయిన రైతులకు భరోసా కల్పిస్తూ అండగా ఉంటున్నానని స్పష్టం చేశారు. తెలంగాణలో ప్రజలఉ కేసిఆర్‌ను ఫామ్‌హౌస్‌కు పరిమితం చేశారని, త్వరలో కాపును కూడా రాయదుర్గం ప్రజలు హిర్దేహాళ్ ఫామ్‌హా స్‌కు పరిమితం చేయడానికి సిద్దంగా ఉన్నారని కాలవ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పసుపులేటి నాగరాజు, మండల కన్వీనర్ లాలెప్ప, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి హరిజన ఆనంద్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు నాగరాజు, తాళ్లకెర వెంకటేవులు, జిల్లా ఎస్సీ సెల్ అద్యక్షుడు ఆనంద్, మండల ఎస్సీ సెల్ అద్యక్షుడు సిద్దప్ప, సర్పంచ్ వన్నూ రుస్వామి, మల్లేషు, జిల్లా ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి వెట్టి ఆంజి, ఐటిడిపి రవిచంద్ర, మంజునాథ, రంగనాథ్, మద్దానప్ప, శివరాజ్, నాగరాజు, కణేకల్లు శివరాజ్, ఆటో మల్లేషు, జే.వెంకటంపల్లి మల్లేషు, పులకుర్తి నాగరాజు, మాజీ సర్పంచ్ వెంకటేశులు, వడ్రహోన్నూరు వన్నూరుస్వామి తదితరులు పాల్గొన్నారు.

# హోంగార్డ్స్ శాఖ ఎంతో కీలకమైంది

## - జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి



బహుమతులు అందిస్తున్న జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి

**పుట్టపర్తి, డిసెంబర్ 06, ప్రభాతవార్త**

పోలీస్ శాఖలో హోంగార్డ్ శాఖ ఎంతో కీలకమైందని శ్రీసత్య సాయి జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం 61వ హోంగార్డ్స్ దినోత్సవం సందర్భంగా పుట్టపర్తి పరేడ్ గ్రౌండ్‌లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ, హోంగార్డ్ వ్యవస్థను 1946లో భారత దేశంలో మొట్టమొదటి సారిగా పౌరవిఘాతం , మతపరమైన అల్లర్లను నియంత్రించడంలో పోలీసులకు సహా యంగా ఏర్పా టు చేయబడిందన్నారు. తరువాత స్వచ్ఛంధ పౌరుల దళం అనేభావను అనేక రాష్ట్రాలు ఆవెూదించాయని, చైనీస్ దుర ాక్రమణ నేపథ్యంలో 1962లో రాష్ట్రాలు, మరియు కేంద్ర పాలిత ప్రాంతాలలో తమ ప్రస్తుత స్వచ్ఛంధ సంస్థను హోంగార్డ్స్ అని ఏకరీతి స్వచ్ఛంధ దళంలో విలీనం చేయాలని కేంద్రం సూచించడం జరిగిందన్నారు. హోంగార్డులు వాయుదాడి, అగ్నిప్ర మాదాలు, తుఫాను, భూకంపం, అంటువ్యాధులు ప్రబలడం తదితర ఎలా ంటి అత్యవసర పరిస్థితుల్లోనైనా సేవల నిర్వహణలో సహాయం చేస్తుం దని, మత సామరస్యాని ్న పెంపొందిం చడంలో, బలహీన వర్గాలను రక్షించ డం లో సామాజికి, ఆర్థిక, సంక్షేమాలలో హోంగార్డుల సేవలను దేశం లో విస్తృ తం చేశారన్నారు. నూతనంగా ఏర్పడిన శ్రీసత్యసాయి జిల్లాలో 308 మంది హోంగార్డులతో విధులు ప్రారంభించడం జరిగిందని, అన్ని విధులలో సివిల్, ఎఆర్ పోలీసులకు సమానంగా వీరు విధులు నిర్వహించడమే గాక పనివేళ లకు మించి కూడా పనిచేస్తున్నారన్నారు. హోంగార్డు వ్యవస్థ లేని పోలీస్ ఆర్గనైజేషన్‌ను ఊహిం చలేమ న్నారు. రాష్ట్ర డిజిపి, హోంగా ర్డు అడిషనల్ డిజిలు హోంగా ర్డుల సంక్షేమానికి కృషి చేస్తు న్నారని, జిల్లాలో వారికి మెడ ికల్ వెల్ఫేర్ ఫండ్ క్రింద నలు గురు హోంగార్డులకు ఒక్కొక్కరి కిరూ. 10000ల చొప్పున రూ.40 వేలు, హోం గార్డు కాం ట్రిబ్యూషన్ క్రింద నలుగు హోం గార్డులకు ఒక్కొక్కరికి రూ.20 లక్షలు చొప్పున, ఎక్స్‌గ్రేషియా క్రింద ప్రభుత్వం చీఫ్ ఆఫీస్ ఐదు లక్షలు చొప్పున 15 లక్షలు, యాక్సిస్ బ్యాంక్ ఇన్సూరెన్స్ క్రింద విధి నిర్వహణలో మృతి చెందిన హోం గార్డుకు రూ.30 లక్షలు, గ్రూప్ ఇన్సూరెన్స్ క్రింద ఒక హోంగార్డుకు రూ.10లక్షల రూపాయలు రావడం జరిగిందన్నారు. అనంత రం ఆటల పోటీలు, క్రీడల్లో ప్రతిభ కనబరచిన హోంగార్డులకు ప్రశంసా పత్రాలతో పాటు బహుమతులు, మొమెంటోలను ఎస్‌పి అంద జేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్‌పి ఎస్.విష్ణు, దిశా డిఎస్‌పి కె.వి. ఆర్.కె. ప్రసా ద్, ఎఆర్ డిఎస్‌పి జడ్‌విజయ్ కుమార్, ఆర్‌ఐలు రాజశేఖర్‌రెడ్డి, టైటాస్, నారాయణ, ఆర్‌ఎస్‌ఐలు, పోలీస్ సిబ్బంది, హోంగార్డులు పాల్గొన్నారు.

# మత వైషమ్యాలు లేపడం సమంజసం కాదు

## - బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణు వర్దన్‌రెడ్డి



మాట్లాడుతున్న బిజెపి నేత విష్ణువర్దన్‌రెడ్డి

**అనంతపురం సిటీ, డిసెంబర్ 6 ప్రభాతవార్త**

విగ్రహాల ఏర్పాటు పేరిట మత వైశమ్యాలు లేపడం సమంజసం కాదని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణువర్దన్‌రెడ్డి పేర్కొన్నారు. నగరంలోని ఆర్ అండ్ బి అతిధి గృహంలో బుధవారం ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. అనంతపురం నగరంలో టిప్పు సుల్తాన్ విగ్రహ ఏర్పాటుకు చేస్తున్న ప్రయత్నాలను వైసీపీ నేతలు మానుకోవాలన్నారు. ప్రస్తుతం టిప్పు సుల్తాన్ విగ్రహం ఏర్పాటు చేయడానికి ప్రయత్నిస్తున్న ప్రాంతంలోనే గతంలోనే ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహ ఏర్పాటుకు దరఖాస్తు చేయ డం జరిగిందని, వాటిపై అధికారులు ఏ నిర్ణయం తీసుకోలేదన్నారు. టిప్పు సుల్తాన్ విగ్రహం అవసరమో సర్దార్ వల్లభాయ్ విగ్రహం అవసరమో ప్రజాభిప్రాయం సేకరించి ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కేవలం ఓట్ల కోసం మతాల మధ్య చిచ్చు రేపి అధికార పార్టీ లబ్ది పొందా లన్న ప్రయత్నం చేస్తోందని ఆయన విమర్శించారు. ఓటు బ్యాంకు రాజకీ యాలను మానుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. విగ్రహ ఏర్పాటును అడ్డుకోవాలని జిల్లా ఎస్పీని కలిశామన్నారు. ఇప్పటికైనా టిప్పు సుల్తాన్ విగ్రహ ఏర్పాటు నిర్ణయాన్ని మానుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేదంటే బిజెపి ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని ఆయన హెచ్చరిం చా రు. సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులు, పార్లమె ంట్ అధ్యక్షులు కనంపల్లి చిరంజీవిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు అంకాల్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సేవా కార్యక్రమాల్లో దూసుకుపోతున్న వైసీపీ యువనేత

## - ప్రజాసేవలో తరిస్తూ నాలుగేళ్ళుగా ప్రజల దాహార్తిని తీరుస్తున్న టీడీ 'కిట్టు'
## - వైసీపీలో చురుకైన యువనాయకుడిగా గుర్తింపు

నల్లమాడ డిసెంబర్ 06 ప్రభాతవార్త,

ప్రజల భాగస్వామ్యంతో మౌళికసదుపాయాలు, సమాజాభివృద్దే లక్ష్యంగా పనిచేస్తూ ప్రజాసేవే పరమావధిగా దూసుకెళ్తూ తనకున్న దాంట్లో ఇతరులకు సహాయపడుతూ ప్రజాసేవలో తరిస్తున్న నల్లమాడకు చెందిన వైఎస్సార్‌సీపీ యువనేత టీడీ క్రిష్ణసుమన్‌రెడ్డి సేవా కార్యక్రమాల్లో దూసుకెళ్తున్నారు. వైఎస్సార్‌సీపీలో చురుకైన యువ నాయకునిగా గుర్తింపు పొందిన కిట్టు ఆ పార్టీలో ఉన్నత స్థాయి నాయకులతో మంచి సంబంధాలు కలిగి ఉన్నారు. నల్ల మాడ మండలమే కాక చుట్టు పక్కల మండలాల్లో ఎవరికి ఏ కష్టం వచ్చినా తాను ఉన్నానంటూ ముందుకు వచ్చి ఆదుకుంటున్నాడు. గత నాలు గేళ్ళుగా నల్లమాడ, సమీప గ్రామాల ప్రజలకు ఉచితంగా రక్షిత శుద్ధి నీటి కేంద్రాన్ని ఏర్పాటు చేసి నల్లమాడ, పరిసర గ్రామాల ప్రజలకు ప్రతిరోజు 30వేల లీటర్ల సురక్షిత తాగునీరు నీరు అందిస్తూ ప్రజలకు దాహం తీరుస్తు న్నారు. ఇందుకోసం ఇప్పటి వరకు దాదాపు 2కోట్ల రూపాయల వ్యయం చేసినట్లు ఆయన తెలిపారు.

ఫ్లోరైడ్ శాతం ఆధికంగా ఉండడంతో వాటికి తోడు గత కొంతకాలంగా సత్యసాయి తాగునీరు సైతం గత కొంతకాలంగా సరఫరా కావడం లేదు. దీన్ని దృష్టి లో పెట్టుకొని ప్రజలకు ఉచితంగా శుద్ధి నీటి జలాన్ని అందించాలన్న సం కల్పంతో నాలుగేళ్ళ క్రితం టీడీ క్రిష్ణసు మన్‌రెడ్డి అందుకు తన నివాస ప్రాంగణం వెనుక సోదరులు టీడీ రఘునా థరెడ్డి, టీడీ కేశవరెడ్డి సహకా రంతో ఏర్పాటు చేసిన శుద్ధి నీటి కేం ద్రం ఈ ప్రాంత ప్రజలు ఓ వరంలా భావిస్తున్నారు. నల్లమాడలో మద్య తరగతి కుటుంబంలో జన్మించిన టీడీ క్రిష్ణసుమన్‌రెడ్డి స్వశక్తితో ఎదిగి సమా జంలో గుర్తింపు తెచ్చుకున్నాడు. రాష్ట్ర వైఎస్సార్‌సీపీ యువనేతగా అంచ లంచెలు ఎదిగి వృత్తిరీత్యా వ్యాపార ంలో స్థిరపడి ఎంతో మంది నిరుద్యో గులకు ఉపాధి కల్పి స్తున్నారు. ప్రజల ప్రయోజనాలకు పోరాటాలు చేస్తూనే పేద పిల్లల విద్య, వసతులు, మహిళల్లో చైతన్యం, అనారోగ్య పీడితులకు ఆర్థిక సాయం అంది ంచ డం ఇతర కార్యక్రమాలు చేపడుతూ ప్రజాసేవకుడిగా గుర్తింపు తెచ్చు కున్నాడు. ఇంటి పెద్దదిక్కును కోల్పోయి దిక్కుతోచని స్థితిలో ఉన్న కుటుం బాలను ఓదారుస్తూ వారిలో మానసి కస్థైర్యాన్ని నింపడంతో పాటు ఆ కుటు ంబాలను ఆర్థికంగా ఆదుకుం టున్నారు. పేదరికం ఎలా ఉంటు ందో తనకు తెలుసని, పేదరికంతో విద్యార్థులు చదువుకు దూరం కాకూడ దన్న ఉద్దేశ్యంతో విద్యార్థులకు తనవంతు చేయూతనిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి స్ఫూర్తితో ప్రజలకు తనవంతు సేవ చేయాలన్న ఉద్దేశ్యంతో గత నాలుగేళ్ళుగా నల్లమాడ ప్రాంత ప్రజలకు ఉచిత తాగునీరుతో పాటు పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు టీడీ క్రిష్ణసు మన్‌రెడ్డి తెలిపారు. కిట్టుకు వైసీపీ ముఖ్య నాయకులతో సంబధాలు కలిగి ఉండడంతో భవిష్యత్తులో రాజకీయంగా ఎదగాలని నల్లమాడ ప్రాంతమే కాక పక్క మండలాల ప్రజలు సైతం కోరుకుంటున్నారు.



నల్లమాడలో ఉచితంగా రక్షిత తాగునీటిని అందిస్తున్న దృశ్యం

## సామాజిక బస్సుయాత్రను జయప్రదం చేయాలి - ఎమ్మెల్యే వైవిఆర్, జిల్లా అధ్యక్షులు పైలా

గుత్తి, డిసెంబర్ 6 ప్రభాతవార్త

గుత్తి నియోజకవర్గం కేంద్రంలో ఈ నెల 9న జరగనున్న సామాజిక సాధికారత బస్సు యాత్రను జయప్రదం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి, వైకాపా జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్యలు పిలుపునిచ్చారు. స్థానిక మార్కెట్‌యార్డు ప్రాంగణంలో బుధవారం పార్టీ విస్తృతస్థాయి సమా వేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభు త్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అదేవి ధంగా మరోదఫా జగన్ ప్రభుత్వం ఏర్పాట య్యేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్‌చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, వైస్‌చై ర్మన్ వరలక్ష్మి, ఎంపిపి విశాలాక్షి, ఇన్‌చార్జ్ శ్రీనివాసరెడ్డి, కన్వీ నర్లు హుసేన్‌పీరా, గోవర్ధన్‌రెడ్డి, మాజీ జెడ్‌పిటిసి ప్రవీణ్‌కుమార్, కౌన్సి లర్లు శివ, వరద రాజులు, ఫారుక్, రమణ, నరేష్, ఖాజా ఖాన్, నాయకులు బేడల వెం కటరాముడు, మల్లయ్య, క్రషర్ మధు, సివి రంగారెడ్డి, గురుప్రసాద్‌యాదవ్, రంగస్వామి, బళ్లారి రాజ్‌కుమార్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే వైవిఆర్ మాట్లాడుతున్న దృశ్యం



హాజరైన నాయకులు, కార్యకర్తలు

# సమసమాజాన్ని స్థాపించటమే కులగణన లక్ష్యం

## - ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి

పామిడి, డిసెంబర్ 06 ప్రభాతవార్త

సామాజిక న్యాయాన్ని సాధించి సమసమాజాన్ని స్థాపించటమే లక్ష్యంగా ప్రభుత్వం కులగణన చేపడుతోందని ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం నందు కులగణన ఆవశ్యకతపై బుధవారం ఎంపిడిఓ ప్రభాకర్ ఆధ్వర్యంలో పలు శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీలు, కుల, ప్రజాసంఘాల నాయకులతో రౌండ్‌టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీపీ భోగాతి మురళీమో హన్‌రె డ్డి మాట్లాడుతూ కులాల వారిగా జనాభాను గుర్తించి వారి సామాజిక, విద్య, ఆర్థిక పురోగాభివృద్దికి పాటుపడేందుకే ప్రభుత్వం కులగణనకు శ్రీకారం చుడుతోందని తెలిపారు. భారతదేశంలో 1872లో తొలిసారిగి ప్రారంభమైన జనగణన ప్రతి 10 ఏళ్ళకు ఒకసారి జరుగు తూ కులగణన యథావిధిగా జరిగేదన్నారు. 1931లో చివరి సారిగా జనగణన జరిగిందని 1941లో రెండవ ప్రపంచ యుద్ధం నేపధ్యంలో జనగణనను పూర్తి స్థాయిలో చేపట్టలే దని తెలియజేశారు. సముచిత విధాన నిర్ణయాలతో పథకాల రూపకల్పన చేయటానికి అర్హత ఉండి సంక్షేమ పథకాలు అభివృద్ధి ఫలాలు అందని వారిని గుర్తించి వారికి లబ్ధిని చేకూర్చటానికి కులగణన అవసరం అన్నారు. ఈనెల 9వ తేది నుండి 18వ తేది వరకూ సచివాలయ సిబ్బంది కులగణన సర్వే చేపట్టేందుకు రూపొందించిన ఒక యాప్ అందుబాటులోకి వస్తుందని ఈప్రక్రియలో బాగుస్వాములయ్యే వారందరికీ ప్రత్యే ్యక శిక్షణ ఇవ్వబ డుతుందని తదనంతరం వారంతా ఇంటింటికి వచ్చి కులగణన సర్వే చేపడుతారని ప్రజలు సహకరించాలని ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి కోరారు. అంతకుము ందు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలతో ఘనంగా నివాళులు అర్పించారు. డిటి లక్ష్మినా రాయణరెడ్డి, ఈఓఆర్‌డి శశికళ, వైసీపీ కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి లావనూరు మధుసూదన్‌రెడ్డి, పట్టణ కన్వీనర్ జోజోడే కుమార్, బిసి కార్పోరేషన్ డైరెక్టర్ అడ్వకేట్ దత్తు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతి నిధులు, పార్టీలు, కుల, ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి.



అంబేద్కర్ చిత్రపటానికి పూలతో నివాళులు అర్పిస్తున్న దృశ్యం.

# ఆంధ్రప్రదేశ్ కి జగనన్న ఎందుకు కావాలి

బుక్కరాయసముద్రం డిశంబర్ 6 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ కి జగనన్న ఎందుకు కావాలి అనేకార్యక్రమం బుదవారం బుక్కరాయసముద్రం మండల పరిదిలోని రోటరీపురం గ్రామంలో జడ్పిటీసీ నీలం భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మన ప్రియతమ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందించడం జరిగిందన్నారు.గ్రామంలో సంక్షేమ పథకాలు డిబిటి ద్వారా 15,26,26,281 రూపాయలు లబ్దిదారుల ఖాతాల్లో జమచేయడం జరిగిందన్నారు.సంక్షేమమంతోపాటు ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. జగనన్న వల్ల ప్రతి కుటుంబంలో లబ్ధిపొందారు.2024లో జరుగు ఎన్నికల్లో మన ఎమ్మెల్యే జొన్నలగడ పద్మావతి గెలిపించుకుందామన్నారు.ఈ కార్యక్ర మంలో ఆలూరు రమణ రెడ్డి,జేసిఎస్ మండల కన్వీనరు బయపరెడ్డి,వైస్ సర్పంచు శ్రీనివాసురెడ్డి, సచివాలయం కన్వీనర్లు నాగ భూషణ, ఈశ్వరమ్మ, తిరుపాలు, వైసిపి నాయకులు గంగరాజు, నాగరాజు ,కిష్ట, రాము, పాలుగుండప్ప, నల్లపరెడ్డి, వేణు గోపాల్, తదితరులు పాల్గొన్నారు.



జెండా ఆవిష్కరిస్తున్న వైసిపి నాయకులు

# ఘనంగా భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

పెనుకొండ, డిసెంబర్ 6 ప్రభాతవార్త

భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ వర్ధంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి సవిత పూల మాలలు వేసి నివాలులు అర్పించారు. బహుజన చైతన్య వేదిక ఆధ్వర్యంలో హైకోర్టు న్యాయవాది శివరామకృష్ణ అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన అంబేద్కర్ వర్ధంతి వేడుకలకు తహశీల్దారు సురేష్ బాబు, ఎస్ఐ రాజేష్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. విద్యార్థులకు బిస్కెట్లను పంపిణీ చేశారు..



అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న బికె పార్థసారథి



నివాళులు అర్పిస్తున్న సవిత



నివాళులు అర్పిస్తున్న తహశీల్దారు ఎస్సై, హైకోర్టు న్యాయవాది

తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో.. పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బికె. పార్థసారథి ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం పట్టంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

# అన్నివర్గాలకు ఆర్థికాభివృద్ధిని అందించాలన్నదే జగన్ లక్ష్యం

## - సామాజిక సాధికారిత బస్సుయాత్రను జయప్రదం చేయండి - గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి

పామిడి, డిసెంబర్ 06 ప్రభాతవార్త

రాష్ట్రంలోని అన్నివర్గాలకు ఆర్థికాభివృద్ధికి తోడ్పాటును అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందని గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని వైసీపీ కార్యాలయం నందు బుధవారం సాయంత్రం ఆపార్టీ కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ ఈనెల 9న గుంతకల్లు పట్టణంలో జరుగనున్న సామాజిక సాధికారిత బస్సు యాత్రను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రాభివృద్ధి ప్రజాసంక్షేమమే లక్ష్యంగా అనేక పథకాలను అమలు చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతున్నారని తెలిపారు. అటు పార్టీ ఇటు ప్రభు త్వం లో ఎస్సీ, ఎస్టీ, బిసిలకు సముచిత స్థానాన్ని కల్పిస్తూనే కులాల వారిగా కార్పోరేషన్లను నెలకొల్పి ఆయావర్గాల ఆర్థికాభివృద్ధికి తోడ్పాటును అందిస్తు న్నారని తెలియజేశారు. సామాజిక సాధికారిత బస్సు యాత్రకు పెద్దఎత్తున తరలివచ్చ రాబోవు ఎన్నికల్లో వైసీపీ గెలుపు ఖాయమన్న సత్తాను చాటిచె ప్పాలని కోరా రు. ఈకార్యక్రమంలో రూరల్ పట్టణ కన్వీనర్లు పాళ్యం నారా యణరెడ్డి, జోజోడే కుమార్, ఎంపీపీ భోగాతి మురళీమో హ న్‌రెడ్డి, గుత్తి మార్కెట్‌యార్డ్ మాజీ చైర్మెన్ పెమ్మక చెన్నకేశ వరెడ్డి, కిసాన్‌సెల్ రాష్ట్ర కార్య దర్శి లావనూరు మధుసూదన్‌రె డ్డి, జేసిఎస్ ఇన్‌చార్జ్ ఎన్నారై కుమార్‌రెడ్డి, సీనియర్ నాయ కులు చుక్క లూరు రామకృ ష్ణారెడ్డి, జానకి రామిరెడ్డి, చుక్కలూరు దిలీఫ్‌రెడ్డి, పి.కొత్తపల్లి అనీల్ కు మార్‌రెడ్డి, ఎద్దుల పల్లి ఆనంద్‌రెడ్డి, నీలూరు హరినాథ్‌రెడ్డి, ఆర్.సి. వెంకట్రామిరెడ్డి, ఆర్.సి. వెంకట్రామిరెడ్డి, అనిమిరెడ్డి, మునగల రంగనాయకులు, పి.కొండాపురం ఖాసిం, తవిశెల కృష్ణారెడ్డి, రాజు, శివరాథోడ్, పార్వతీశ్వర్‌రెడ్డి, అబూ సాలెహా, రజాక్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి

# వైసీపీ పతనం మొదలై చాలా రోజులైంది

## - వారు ఇంకా అది గుర్తించలేకపోతున్నారు - మాజీ మంత్రి పరిటాల సునీత
## - వైసీపీ, ఇతర పార్టీల నుంచి టిడిపిలోకి చేరికలు

రాప్తాడు, డిసెంబర్ 6 ప్రభాతవార్త

వైసీపీ పతనం ప్రారంభమై చాలా రోజులైందని, అది ఇంకా వైసీపీ నాయకులు గుర్తించలేకపోతున్నారని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. రాప్తాడు మండలం ప్రసన్నాయనపల్లి పంచాయితీకి చెందిన పలువురు వైసీపీ, ఇతర పార్టీల నాయకులు టిడిపిలోకి చేరారు. మాజీ మంత్రి పరిటాల సునీత క్యాంపు కార ఆయలయంలో నాయకులకు కండువాలు కప్పి సాదారంగా ఆహ్వానించారు. టిడిపిలోకి చేరిన వారిలో ఎరుకుల ఎర్రిస్వామి, ఎరుకుల గంగాధర్, ఆనంద్, రాజారెడ్డి, కట్టా గోపాల్ చౌదరితోపాటు మొత్తం 20 కుటుంబాల వారు ఉన్నారన్నారు. వీరంతా వైసీపీ ప్రభుత్వం విధానాలతో విసిగిపోయి పార్టీలోకి వచ్చినట్టు చెప్పారు. టిడిపితోనే అభివృద్ధి సాధ్యమని తాము భావిస్తున్నట్టు చెప్పారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ.. వైసీపీ నాయకులు ప్రజా సంక్షేమాన్ని పక్కనపెట్టి, తమ స్వార్థ ప్రయోజనాల కోసం పని చేస్తున్నారని అందుకే చాలా మంది ఆ పార్టీని వీడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాప్తాడు మండల టిడిపి కన్వీనర్ పంపు కొండప్ప, కురుబ సాధికార ఫెడరేషన్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ కురుబ రమణ, ప్రసన్నాయనపల్లి ధనుంజయ, ప్రసన్నాయనపల్లి శ్రీనివాసులు, మాజీ కన్వీననర్ బోయ నారాయణస్వామి, మండల ప్రధాన కార్యదర్శి దగ్గుబాటి శ్రీనివాసులు, గంగలకుంట కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ మంత్రి పరిటాల సునీత

# భావి తరాలకు ఆదర్శ ప్రాయుడు డాక్టర్ బిఆర్.అంబేద్కర్

## - మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి
## - అర్బన్ పార్టీ కార్యాలయంలో ఘనంగా అంబేద్కర్‌వర్ధంతి వేడుకలు

అనంతపురం అర్బన్, డిసెంబర్ 6 ప్రభాతవార్త

భావితరాలకు ఆదర్శప్రాయుడు భారత రాజ్యాంగ నిర్మాత బి.ఆర్.అంబేద్కర్ అని అనంతపురం మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి పేర్కొన్నారు. బుధవారం అనంతపురం పార్టీ కార్యాలయంలో బిఆర్.అంబేద్కర్ 67వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంబేద్క ర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బిఆర్.అంబేద్కర్ లాంటి గొప్ప వ్యక్తి భారత గడ్డపై ఉండడం గర్వకారణమన్నారు. బిఆర్.అంబేద్కర్ ఇచ్చిన గొప్ప ఎనలేని సంపద అయిన రాజ్యాంగం వల్లనే మనమంతా ప్రజాస్వామ్యంలో బలంగా నిలబడగలిగామన్నారు. ప్రాథమిక హక్కులు, అన్ని అంశాల్లో మార్పులు చేసుకోవాల్సిన అవసరం లేని విధంగా ముందు చూపుతో రాజ్యాంగాన్ని రచించి అందించారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ నగర అధ్యక్షులు సాకే వెంకటేష్, ఎస్సీ సెల్ నగర ప్రధాన కార్యదర్శి చిర్రోళ్ల రామాంజినేయులు, ఉపాధ్య క్షులు చంద్రశేఖర్, నగర అధ్య క్షులు మారుతి కుమార్‌గౌ డ్, ఎస్సీ సెల్ నాయకులు శ్రీకాంత్, వన్నూరప్ప, ఓబులే సు, జూటూరు నాగ, ఎర్రి స్వామి, జగదీష్ కుమార్, జ్యోతి, అరుణభారతి, శిరీష, రేవతి, ఎలీషా, దేవరాజు, శరత్ చంద్ర, అనిల్, విజయ్‌రాజు, చెరుకు తోట పవన్, టిఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు పోతుల నరసింహులు, సిమెంట్ పోలన్న, మైనార్టీ నాయకులు సైఫుద్దీన్, అజీజ్, మాజీ కార్పోరేటర్ పావురాల శేఖర్, మార్కెట్ మహేష్, వన్నూరు, కొండన్న, మల్లికార్జున, సున్నం శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న టిడిపి నేతలు

# .ప్రపంచం గర్వించ దగ్గ మేధావి డాక్టర్ బిఆర్.అంబేద్కర్

## - విశ్వబ్రాహ్మణ సంఘం జేఏసి రాష్ట్ర కన్వీనర్ విబి భాస్కర్‌బాబు

అనంతపురం కల్చరల్, డిసెంబర్ 6 ప్రభాతవార్త

.ప్రపంచం గర్వించ దగ్గ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని విశ్వబ్రాహ్మణ సంఘం జేఏసి రాష్ట్ర కన్వీనర్ భాస్కర్‌బాబు పేర్కొన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా బుధవారం సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ నిర్మాతగా భారత దేశ ఔనత్యాన్ని ప్రజాస్వామ్య స్ఫూర్తిని విశ్వవ్యాప్తం చేసిన మహోన్నత వ్యక్తి, కీర్తి శిఖరం భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కీర్తిని కొనియాడారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాదనకు ప్రతి ఒక్కరు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రహ్మణ సంఘం జేఏసి నాయకులు పాల్గొన్నారు.



నివాళులు అర్పిస్తున్న దృశ్యం

## ఓటర్ల జాబితాలో తప్పులు సరిదిద్దండి -మాజీమంత్రి పల్లె

పుట్టపర్తి టౌన్, డిసెంబర్ 06, ప్రభాతవర్తా

ఓటర్ల తుదిజాబితాలో ఎలాంటి తప్పులు జరగకుండా సరిద్దాలని మాజీమంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి అధికారులను కోరారు. బుధవారం ఆర్‌డిఓ కార్యాలయం నందు ఆర్‌డిఓ భాగ్యరేఖ, తహశీల్దార్ నవీన్‌కుమార్‌లతో కలసి చర్చించారు. ముసాయిదా ఓటర్ల జాబితాలో పలు తప్పులు దొర్లాయని, మృతి చెందిన వారి ఓట్లను తొలగించలేదని, అలాగే ఒక వ్యక్తికి ఓటరు లిస్టు లో పలుచోట్ల నమోదు అయినాయన్నారు. అలాగే వలసవెళ్ళిన వారి ఓటర్లను తిరిగి రప్పించడానికి అధికారులు కృషి చేయాలని, ఎక్కువగా భోగ స్ ఓట్లు నమోదు అయినట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. వీటన్నింటిని సరిదిద్దాల్సిన బాధ్యత అధికారులపైనే ఉందన్నారు. దీనిపై ఆర్‌డిఓ భాగ్యరేఖ స్పందిస్తూ తప్పులు దొర్లకుండా ఓటరుజాబితా రూపొందించడానికి అధికారులు అన్నివిధాల కృషి చేస్తున్నట్లు తెలియజేశారు.



ఆర్‌డిఓతో మాట్లాడుతున్న మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

# అయ్యప్ప స్వాములకు ముస్లిం మహిళ అన్నదానం

పామిడి, డిసెంబర్ 06 ప్రభాతవార్త

పట్టణంలోని శ్రీ అయ్యప్పస్వామి దేవాలయంలో బుధవారం పట్టణానికి చెందిన ముస్లిం మహిళ మాబు న్నీ అయ్యప్ప మాలా ధారణ గావించిన స్వాములకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. కూలి పనులు చేసు కుంటూ జీవనం సాగిసు ్తున్న సదరు మహిళ మాబున్నీ ప్రతిఏటా అయ్యప్ప స్వామలకు అన్నదానం చేస్తున్నట్లు తెలుస్తుంది. అత్యంత భక్తిశ్రద్ధలతో అయ్యప్ప మాల ను ధరించిన స్వాములు అందరూ బాగుండాలి అంటూ అయ్యప్పస్వామికి పూజలు చేపడుతారని వారంతా కేవలం మేము మాత్రమే బాగుండాలి అని దేవున్ని ప్రార్థించకుండా అందరూ బాగుండాలి అందులో మనందరూ ఉండాలని ప్రార్థిస్తుండటం గర్వకారణం అన్నారు. అయ్యప్ప మాలను ధరించి అందరూ బాగుండాలని కోరుకునే మంచి మనసున్న అయ్యప్ప స్వాములకు అన్నదానం చేయటం తనకెంతో సంతోషాన్ని ఇస్తుందని ముస్లిం మహిళ మాబున్నీ తెలియజేశారు. కూలి పనులు చేసుకుని జీవనం సాగిస్తున్న మహిళ ప్రతిఏటా అయ్యప్ప స్వాములకు అన్నదానం చేస్తున్న మాబున్నీకి అయ్యప్ప స్వాములు కృతజ్ఞతలు తెలియజేశారు.



.అయ్యప్ప స్వాములకు అన్నదానం చేస్తున్న ముస్లిం మహిళ మాబున్నీ.

# అయ్యప్ప స్వామి మాల దారులకు విరాళం

## - తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు

శింగనమల, డిసెంబర్ 6 ప్రభాతవార్త

అయ్యప్పస్వామి మాల ధారుల గ్రామోత్స వం కార్యక్రమానికి బుధవారం తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిది దండు శ్రీనివాసులు రూ.10వేలు విరాళం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్తిక మాసంలో మాలలు ధరించి దీక్ష కాలం పూర్తి చేసుకుని అయ్యప్పను దర్శించుకుని వారందరి కష్టాలు తొలగిపోవాలని, వారి కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు దాసరి గంగాధర్, మాజీ ఎంపిటిసి కుల్లాయప్ప, బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి ఆదినారాయణ, కాయల సురేష్ యాదవ్, పోతులయ్య, అయ్యప్ప మాలధారులు రాజాబాబు, గంటా నారాయణస్వామి, కాయల బాలకృష్ణ, మహేష్ యాదవ్, గురు తదితరులు పాల్గొన్నారు.



విరాళం అందిస్తున్న దండు శ్రీనివాసులు

# బిసిల వెన్ను విరుస్తున్న జగన్‌రెడ్డి

## - మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న టిడిపి నేతలు

అనంతపురం అర్బన్, డిసెంబర్ 6 ప్రభాతవార్త

వైసీపీ ప్రభుత్వం బిసిల వెన్ను విరుస్తోందని, ప్రశ్నిస్తే బిసి నేతలు ఆస్తుల విధ్వం సానికి పాల్పడుతూ అరాచకం సృష్టిస్తోందని అనంతపురం మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి ఆరోపించారు. బుధవా రం తెలుగుదేశంపార్టీ బిసి విభాగం ఆధ్వర్యంలో బిసిల వెన్ను విరుస్తున్న జగన్‌రెడ్డి పుస్తకాలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో 74 మంది బిసి నేతల్ని క్రూరంగా జగన్‌రెడ్డి ముఠా హతమార్చిందని, 5వేల మంది బిసిలపై దాడులు అక్రమ కేసులు బనాయించిందన్నారు. రాష్ట్రంలో రూ.75,7600 కోట్ల బిసి సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించారని, ఆదరణ లాంటి 30కిపైగా బిసి సంక్షేమ పథకాలను రద్దు చేసిందని గుర్తు చేశారు. బిసిల రిజర్వేన్లు 34 శాతం నుంచి 24 శాతంకు తగ్గించి, 16,800 రాజ్యాంగ బద్ద పదవులు దూరం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో దాసరి శ్రీధర్, సిమెంట్ పోలన్న, వన్నూరప్ప, ఆవుల కృష్ణయ్య, పోతుల లక్ష్మినరసింహులు, కుంచెపు వెంకటేష్, బ్యాళ్ల నాగేంద్ర, మల్లికార్జున, చిరోళ్ల రామాంజినేయులు, సున్నం శ్రీనివాసులు, వడ్డే మురళీ, చెరుకుతోట పవన్ తదితరులు పాల్గొన్నారు.

## జలకళ పథకం కింద రైతులకు మోటర్లు పంపిణీ

తాడిపత్రిఅర్బన్, డిసెంబర్ 6 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వైఎస్ఆర్ జలకళ పథకం కింద అర్హులైన రైతులకు ఉచితంగా మోటర్లను ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి బుధవారం స్థానిక వైసిపి కార్యాలయం వద్ద అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్ జలకళ కింద ప్రభుత్వం అర్హులైన రైతులకు ఉచితంగా బోర్లను వేయడంతో పాటు వారికి కావాల్సిన మోటర్లు, స్టార్టర్లను కూడా అందచేస్తూ రైతులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అండగా నిలుస్తున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మోటర్లను అందచేస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

## వైసిపి ప్రభుత్వంలో అర్హులందరికి లబి

### - ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

తాడిపత్రిఅర్బన్, డిసెంబర్ 6 ప్రభాతవార్త

వైసిపి ప్రభుత ్వంలో అర్హులందరికి లబ్ది చేకూరుతోందని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని హరిజనవాడలో బుధవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వార్డులోని ప్రజలను ఆప్యాయంగా పలుకరిస్తూ వారి యోగక్షేమాలతో పాటు సమస్యలను అడిగి తెలుసు కున్నారు. ఆయా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆయన అధికారులను ఆదేశించారు. అదేవిధంగా రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని వివరించడంతో పాటు 2024 ఎన్నికల్లో మరోమారు వైసిపి ప్రభుత్వానికి పట్టం కట్టాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



సమస్యలను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

03ATP06_03ATP06.qxd 06-12-2023 PM 11:29 Page 1



# ఘనంగా డా.బిఆర్.అంబేద్కర్ 67వ వర్ధంతి


నివాళులు అర్పిస్తున్న సమగ్రశిక్ష అధికారులు, ఉద్యోగులు, ఎస్సీ ఎస్టీ హెచ్ఎం, ఎంఈవో సంఘం, ఆర్ఈఎఫ్ నాయకులు, మాల మహానాడు నాయకులు

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 6 ప్రభాతవార్త

నగరంలోని సమగ్రశిక్ష జిల్లా కార్యాలయంలో ఏపిసి జె.వర ప్రసాద్‌రావు ఆధ్వర్యంలో బుధవారం డా.బిఆర్. అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సెక్టో రియల్స్, అసిస్టెంట్ సెక్టోరియల్స్, కార్యాలయం ఉద్యోగులు పాల్గొన్నారు.

**ఎస్సీ ఎస్టీ హెచ్ఎం, ఎంఈవో సంఘం, ఆర్ఈఎఫ్ ఆధ్వర్యంలో :** ఎస్సీ ఎస్టీ హెచ్ఎం, ఎంఈవో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హెచ్. గురుప్రసాద్, ఆర్ఈఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డా.రామచంద్ర ఆధ్వర్యంలో బుధవారం డా.బిఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నగరంలోని ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిసిఈబి సెక్రెటరీ పురుషోత్తం బాబు, ఎస్సీ ఎస్టీ హెచ్ ఎం, ఎంఈవో సంఘం జిల్లా అధ్యక్షులు తారా చంద్రనాయక్, బికెఎస్ ఎంఈవో-2 లింగా నాయక్, పెద్దపప్పూరు ఎంఈవో-2 ఓబుళపతి, ఆర్ఈఎఫ్ రాయలసీమ అధ్యక్షులు ఎండి నాగభూషణం, రాష్ట్ర అధ్యక్షులు వలగొండ రామకృష్ణ, జిల్లా గౌరవ అధ్యక్షులు కోటి మల్లేష్, జిల్లా అధ్యక్షులు పుత్తూరు సుధాకర్, జిల్లా కోశాధికారి భైరవ కుమార్, వర్ల శంకర్, రాజా, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**వైఎస్ఆర్‌టిఎఫ్ ఆధ్వర్యంలో :** వైయస్ఆర్‌టిఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి కుమ్మర ఓబుళపతి ఆధ్వర్యంలో బుధవారం డా.బిఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నగరంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

**ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో :** ఎంఆర్‌పిఎస్ ఉమ్మడి అనంతపురం జిల్లా అధ్యక్షులు స్రామాట్ కె.బి.మధు ఆధ్వర్యంలో బుధవారం .డా.బిఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నగరంలోని ఆయన విగ్రహానికి పూలమాల లు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరి గింది. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్, ఆర్ఈఎఫ్ నాయకులు గంగాధర్, భైరవ, బ్యాంకు మల్లేసు, తిప్పయ్య, విహెచ్‌పిఎస్ ఓ.పెద్దన్న, సూరి, రెడ్డప్ప, రేకులకుంట రామాంజి, స్వతంత్ర కుమారి, సొరప్ప, నాగరాజు, నిషార్ అహ్మద్, శ్రీనివాసులు, రమేష్, నారాయణస్వామి, దాసరి ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

**ఎస్సీ ఎస్టీ జేఏసీ ఆధ్వర్యంలో :** ఎస్సీ ఎస్టీ జేఏసీ ఛైర్మెన్ సాకే హరి ఆధ్వర్యంలో బుధవారం .డా.బిఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నగరంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సింగంపల్లి కేశవ, రామకృష్ణ, ఈశ్వరయ్య, ఇర్ఫాన్, గణేష్, నారాయణస్వామి, ప్రతాప్, హరి, చిన్న, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

**ఆంధ్రప్రదేశ్ మాల మహానాడు ఆధ్వర్యంలో :** ఆంధ్రప్రదేశ్ జిల్లా అధ్యక్షులు యం.ఓబులేసు ఆధ్వర్యంలో బుధవారం .డా.బిఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నగరంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఆయన ఆశయాలను కొనసాగిస్తాని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు గద్దం ముత్యాలు, డీలర్ సురేష్, తిమ్మరాజు, శివలింగ మూర్తి, మల్లేష్, సుగమంచి శ్రీనివాసులు, వెంకటేష్, పెద్దయ్య, చిన్న ఆంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

# 'దృశ్యం' సినిమా తరహాలో యువకుడి హత్య

## కేసును ఛేదించిన ఒన్‌టౌన్ పోలీసులు - II మంది అరెస్టు, కారు, ద్విచక్రవాహనాలు స్వాధీనం


వివరాలను వెల్లడిస్తున్న ఎస్పీ అన్బురాజన్

అనంతపురం, డిసెంబరు 6, ప్రభాతవార్త ప్రతినిధి

దృశ్యం సినిమా తరహాలో యువకుడి హత్య కేసును ఒన్‌టౌన్ పోలీసులు ఛేదించారు. 11 మందిని అరెస్టు చేసి వారి నుంచి కారు, ద్విచక్ర వామ నాలు, ఐదు మొబైల్ ఫోన్లు, నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎస్పీ కెకెఎస్ అన్బురాజన్ వెల్లడించారు. నవంబరు 27వ తేదీన బెంగుళూరుకు వెళ్లిన తన కుమారుడు ముహమ్మద్ అలీ ఇంత వరకు తిరిగి రాలేదని తండ్రి పాపాసాబ్ ఇబ్రహీం ఈ నెల ఒకటో తేదీన ఫిర్యాదు చేశారు. ఈ మేరకు సిఐ రెడ్డప్ప ఆధ్వర్యంలో పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఎస్పీ అన్బురాజన్ ఆదేశాల మేరకు అనంతురం డీఎస్పీ జి.ప్రసాదరెడ్డి పర్యవేక్షణలో సిఐ రెడ్డప్ప, ఎస్ఐలు సుధాకర్ యాదవ్, వెంకటేశ్వర్లు కానిస్టేబుళ్ల పక్కా రాబ డిన సమాచారంతో ప్రధాన నిందితుడు అయిన ముహమ్మద్ రఫీక్‌ను వినాయకనగరల్లోని సిద్ధిక్ ఫర్నీచర్ దుకానం వద్ద అరెస్టు చేశారు.

అతన్ని విచారించగా ధర్మవరం సుఫారీ గ్యాంగుతో కలిసి ముహమ్మద్ అలీని చంపి కాల్చేసినట్టు చెప్పాడు. ఈ వివరాల ఆధారంగా హత్య కేసుగా నమోదు చేసి మిగతా నిందితుల్లో షేక్ కరిష్మా, షేక్ గౌసియా, షేక్ సిద్ధిక్ అలీని మిర్చియార్డు వద్ద అరెస్టు చేశారు. మిగిలిన నిందితులను బత్తలపల్లిలో అదుపులోకి తీసుకుని విచారించి అరెస్టు చేశారు. ముహమ్మద్ రఫీ, ముహమ్మద్ అలీలు స్నేహితులు. ఇద్దరు కలిసి రియల్ ఎస్టేట్ వ్యాపారం, పాల్కాన్, ఇంపోర్టు ట్రేడింగ్ కంపెనీ ఇలా రకరకాల వ్యాపారాలు కలిసి చేశారు. ఈ వ్యాపారాలలో ఇద్దరూ రూ.లక్షల్లో నష్టపోయారు. ఇందుకు కారణంగా నీవంటే నీవని ఒకరిపై ఒకరు నెట్టుకోవడంతో స్నేహితుల మధ్య చిన్న మనస్పర్థలు మొదలయ్యాయి. వ్యాపారాలలో నష్టపోయిన డబ్బును చెల్లించాలని తరుచూ అడిగే వాడు. దీనికి తోడు అలీ తరుచూ రఫీ ఇంటికి వెళ్లడం, కుటుంబ సభ్యులతో ప్రవర్తించే తీరుపై కూడా రఫీకి సరిపోయేది కాదు. అతన్ని తొలగించుకుంటే వ్యాపారాలలో నష్టపోయిన డబ్బు కట్టే పని ఉండదని, పైగా తన ఇంటికి వచ్చేది ఉండదని భావించి ఎలాగైనా కడతేర్చాలని పథకం పన్నాడు. ఈ క్రమంలో తన స్నేహితుడైన మంగళ కేశన్నతో చర్చి ంచి సాయం కోరాడు. దీనికి అంగీక రించిన ఆయన తనకు బాగా తెలిసి న సుఫారీ గ్యాంగును పంపుతానని రూ.50 వేలు అడ్వాన్సు కింద తీసు కుని గుజ్జల శివకుమార్, చంద్రశేఖర్, హరి, కృష్ణలను అనంతపురానికి పంపాడు. నవం బరు 27వ తేదన అనంతపురానికి వచ్చిన వీరు నలుగురు రఫీక్‌లు కలిసి అలీని తన బావ అయిన సిద్ధిక్ అలీకి చెందిన ఫర్నీ చర్ గోడౌన్‌కు పిలిపించారు. అలీని బాగా కొట్టి చేతులు కాళ్లు కట్టేసి నోరు, ముక్కుకు ప్లాస్టర్ అతికించారు. అలీ చనిపోవడంతో గుర్తించిన రఫీ తన బావ అయిన సిద్ధిక్‌కు విషయం తెలిపాడు. అతని ద్వారా కరిష్మా కూడా హత్యా స్థలానికి చేరుకుంది. శవాన్ని కారులో తరలించి ఆనవాళ్లు లేకుం డా చేయా లని విఫలం చెందారు. దృశ్యం సినిమా తరహ్హాలో హత్య శవం ఆనవాళ్లు లేకుండా చేయాలని భావించాడు. నల్లమల అటవీ ప్రాం తంలో పడేయాలని రఫీక్, కరిష్మాలుక ఆరులో వెళ్లారు. తాడిపత్రి వద్ద కారు పని చేయకపోవడంతో తిరిగి అనంతపురానికి వచ్చారు. శింగనమల వద్ద కారుపని చేయక పోవడంతో అంబులెన్స్ తెప్పించి శవాన్ని ఉంచి అనంత పురంలోని నారాయణపురం ఇందిరమ్మ కాలనీలో రఫిక్ నిర్మిస్తున్న కొత్త ఇంటికి వెళ్లారు. అప్పటికే చాప, దుప్పటి తెప్పించి శవం కనపడకుండా కప్పి ఆ ఇంట్లో ఉంచారు. అర్ధరాత్రి దాటాక నవంబరు 28వ తేదీన నారాయణపురం సమీపంలోని శ్మశాన వాటికకు తీసుకెళ్లి పెట్రోలు పోసి ఆనవాళ్లు లేకుండా కాల్చినట్టు నిందితులు విచారణలో తెలిపారు. ఎలాంటి ఆధారాలు లేకపోయినా యువకుడి మిస్సింగ్ కేసును హత్య అని తేల్చి 11 మందిని అరెస్టు చేసిన ఒన్‌టౌన్ సిఐ రెడ్డప్ప, ఎస్ఐలు సుధాకర్ యాదవ్, వెంకటేశ్వర్లు, సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

# దేశానికి నిజమైన హీరోలు సైనికులు .. జిల్లా సైనిక సంక్షేమ శాఖ అధికారి


సాయుధ దళాల పతాక దినోత్సవాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 6 ప్రభాతవార్త

సాయుధ దళాల పతాక దినోత్సవం సందర్భంగా అనంతపురం జిల్లా సైనిక సంక్షేమ శాఖ, యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం, నెహ్రూయువ కేంద్రం అనంతపురం ఆధ్వర్యంలో స్థానిక యువ కేంద్రం సమావేశ మందిరంలో సైనిక సంక్షేమ నిధజకి విరాళాల ఉండిలను యువతకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా సైనిక సంక్షేమ శాఖ అధికారి జె.శ్రీనివాసులు, నెహ్రూ యువ కేంద్రం ప్రోగ్రాం ఇన్‌చార్జ్ జి.శ్రీనివాసులు, ఐక్యరాజ్య సమితి అవార్డు గ్రహీత బిసాటి భరత్ రాష్ట్రపతి అవార్డు గ్రహీత బిసాటి జీవన్‌కుమార్ సైనిక సంక్షేమ శాఖ సీనియర్ అసిస్టెంట్ సి.గిరిప్రసాద్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎం. విష్ణుప్రియ ప్రగతి పథం యూత్ అసోషియేషన్ అధ్యక్షులు కె.జయమారుతి, పాల్గొని డాక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు అంబేద్కర్ గొప్పతనాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రగతి పథం యూత్ అసోషియేషన్ కార్యదర్శి వై.పవన్, ఎస్సార్ ఎడ్యుకషనల్ సొసైటీ కార్యదర్శి నందిత, సభ్యులు రాజ, నవీన్, సైనిక సంక్షేమ శాఖ సిబ్బంది, యువతీ యువకులు పాల్గొన్నారు.

# పోలీసు శాఖలో హోంగార్డుల సేవలు కీలకం

## - అనంతపురం రేంజ్ డిఐజి ఆర్.ఎన్.అమ్మిరెడ్డి


గౌరవ వందనం స్వీకరిస్తున్న డిఐజి, ఎస్పీ


హోంగార్డులకు ప్రశంసాపత్రం అందజేస్తున్న డిఐజి, ఎస్పీ

అనంతపురం, డిసెంబరు 6, ప్రభాతవార్త ప్రతినిధి

పోలీసు శాఖలో హోంగార్డుల సేవలు కీలకమని అనంతపురం రేంజ్ డిఐజి ఆర్.ఎన్.అమ్మిరెడ్డి తెలిపారు. బుధవారం జిల్లా పోలీసు హెడ్ క్వార్ట ర్స్‌లో గనంగా 61వ హోంగార్డుల ఆవిర్భావ దినోత్సవం జరిగింది. ముందుగా ప్లటూన్ల నుంచి గౌరవ వందనం స్వీకరించి పరేడ్ పసరిశీలన వాహ నంపై డిఐజితో పాటు ఎస్పీ అన్బురాజన్‌లు వెళ్లి పరేడ్‌ను పరిశీలించారు. ముఖ్యఅతిథులుగా వెళ్లిన వారు మాట్లాడుతూ హోంగార్డుల అద్భుతమైన పరేడ్ చేశారన్నారు. హోంగార్డుల వ్యవస్థ పోలీసు శాఖలో అంతర్భాగమన్నారు. పోలీసులకు ఏమాత్రం తీసిపోని విధంగా హైవే పెట్రోలింగ్, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, నేరాల నియంత్రణ ఇలా అనేక పనులు చేస్తున్నారని అన్నారు. అనంతరం ఆటల పోటీలు, క్రీడల్లో ప్రతిభ కనబరిచిన హోంగార్డులకు డిఐజి, ఎస్పీలు మెమోంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఆర్.విజయ భాస్క ర్‌రెడ్డి, ఏ.ఆర్.అదనపు ఎస్పీ హనుమంతు, డీఎస్పీలు జి.ప్రసాదరెడ్డి, శివారెడ్డి, లీగల్ అడ్వైజనర్ విష్ణు వరథన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బిఆర్ అంబేద్కర్

## మాల మహానాడు జిల్లా అధ్యక్షులు డాక్టర్.గద్దం ముత్యాలప్ప.


అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాల మహానాడు నాయకులు

అనంతపురం రూరల్,డిసెంబర్ 06 ప్రభాతవార్త:

దేశంలోని బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని మాల మహానాడు జిల్లాఅధ్యక్షులుడాక్టర్. గద్దంముత్యాలప్ప తెలిపారు.బుధవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా నగరంలోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిని ఆయన భౌతికంగా మన మధ్య లేకపో యినా ఆయన రచించిన రాజ్యాంగం మాత్రం ఈ భూమి సృష్టి ఉన్నంతరకు ఉంటుందన్నారు.ఆయన రచించిన రాజ్యాంగానికి లోబడే ప్రతి ఒక్కరూ పనిచేయాలన్నారు. ఈ కార్యక్ర మంలో మాల మహానాడు నాయకులు కోళ్ల రమేష్, యనమల నరేష్, సోము, సునీల్ కుమార్, అధిక సంఖ్యలో మాల మహా నాడు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# లేనిది ఉన్నట్లు విమర్శలు చేయడం మంచి పద్ధతి కాదు

## - టిడిపి నాయకులు పద్ధతి మార్చుకోండి - రాప్తాడులో సామాజిక సాధికార బస్సు యాత్రకు అశేష ప్రజా జనవాహిని చూసి ఓర్వలేక, - తెలుగుదేశ పార్టీ నాయకులు.. ఎమ్మెల్యే కుటుంబపైన విమర్శలు.. చేయడం మంచిది కాదు


మాట్లాడుతున్న వైకాపా నాయకులు

రాప్తాడు, డిసెంబర్ 6 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని వైసీపీ పార్టీ కార్యాలయంలో బుధవారం బిసి నాయకుల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. లేనిది ఉన్నట్లు విమర్శలు మా ఎ మ్మెల్యేపై చేయడం మంచి పద్ధతి కాదని మండల బిసి నాయకులు అన్నారు. ఈసందర్భంగా వారు బుధవారం విలేకర్ల సమావేశాన్ని ఏర్పాటు చేసి పసుపుల నరసింహులు గౌడ్ మాట్లాడుతూ.. కురుబలను బోయలను మోసం చేసింది మీ పరిటాల సునీతమ్మ, అయ్యా తెలుగుదేశంపార్టీ నాయకులారా నాలుగున్నర సంవత్సరాలలో రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి నాయత్వంలో రాప్తాడు నియోజకవర్గంలో ఆరు మండలాల్లో బిసి, ఎసీ్స, ఎస్టీ, మైనార్టీలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తు న్న విషయం జిల్లా ప్రజలకు రాష్ట్ర ప్రజలకు కూడా తెలుసన్నారు. రాప్తాడు జడ్పిటిసి పసుపుల హేమావతి మ ఆట్లాడుతూ.. మా ఎమ్మెల్యే తో పు దుర్తి ప్రకాష్‌రెడ్డి మహిళలను ఆర్థి కంగా రాజకీయంగా, సామాజికంగా అభివృద్ధి చేయాలని ల్యంతో పది కోట్ల రూపాయల సొంత నిధులతో ఐదు ఎకరాల భూమిని కొని తెలం గాణ ప్రాంతంలో ములక నూరు పాలడెయిరీ తరహాలో మన రాప్తాడు నియోజకవర్గంలో అమ్మ డెయి రీ ఏర్పాటు చేసి పదివేల మంది మహి ళల ఆర్థిక అభివృద్ధికి తోడ్పడ్డా రన్నా రు. ఈ కార్యక్రమంలో బిసి సమాజ్ కాలజ్ఞనం చెందిన నాయకులు నేతలు, బిసి సామాజిక వర్గానికి చెందిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాల స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలి

## - రుద్రంపేట గ్రామ సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణనాయక్.

అనంతపురం రూరల్,డిసెంబర్ 06 ప్రభాతవార్త:

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాల స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని రుద్రంపేట గ్రామ సర్పంచ్ సుగాలి పద్మావతి తెలిపారు.బుధవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా నిలిచి సమాజంలో అసమానతలు తొలగించాలన్న ఉద్దేశంతో తుదిశ్వాస వరకు పోరాడార న్నారు.ఆయన రాజ్యాంగ రూపకర్త అన్ని కావున రాజ్యాం గానికి లోబడే ప్రతి ఒక్కరూ పనిచేయాలన్నారు. దేశమంతా ఈ రోజు ప్రజాస్వామ్యం సాగుతుంది అంటే అది అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లేనని అన్నారు. బడుగు,బలహీన వర్గాలకు మెరుగైన విద్యను అందించడం ద్వారానే అభివృద్ధి సాధ్యమవుతుందని కావున ప్రతి ఒక్కరూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చూపిన మార్గంలో పయనించాలన్నారు.

# రాజ్యాంగంలో పొందపరిచిన రిజర్వేన్లకు తూట్లు పొడుస్తున్న పాలక వర్గాలను ఎండగడదాం


అంబేద్కర్ చిత్రపటంతో ర్యాలీ నిర్వహిస్తున్న పంచాయితీ కార్మికులు

బుక్కరాయసముద్రం, డిశంబర్ 6 ప్రభాతవార్త

రాజ్యాంగంలో పొందపరచిన రిజర్వ్వేన్లకు తూట్లు పొడుస్తున్న పాలక వర్గాలను ఎండగడుదామని కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఓ నల్ల ప్ప అన్నారు. బుదవారం బుక్క రాయసముద్రం గ్రామ పంచాయితీ వర్కర్ల యూనియన్ ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి నల్లప్ప,సర్పంచు పార్వతి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పంచాయితీ కార్యాల యం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ఆయన చిత్రపటంతో ర్యాలీ నిర్వ హించారు.ఈ సందర్భంగ వారు మాట్లడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అన్ని సామాజిక తరగతులకు ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ మహిళలకు సంబందించిన సామాజి కంగా,ఆర్థికంగా, రాజకీయంగా, అనేక సదుపాయాలను రిజర్వేష న్లను కల్పించడమే కాకుండా,కులాలు,మతాలు, భాషలు సంప్రదాయాలను భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటిస్తూ లౌకిక రాజ్యాంగాన్ని అందించారు.భారత దేశంలో లౌకిక రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సి నటువంటి అవసరం ఎంతైనా ఉందన్నారు.( పస్తుతం పాలకుల అనుసరిస్తున్న విధానాలు అన్నివర్గాల ప్రజల హక్కులను కాలరాస్తున్నాయి.ఈ కార్యక్రమంలో పంచాయితీవర్కర్లు ఎర్రకొండప్ప, సుబ్రమాణ్యం, ఎర్నాగప్ప,కుళ్ళాయప్ప, నాగేంద్ర,సంజీవరెడ్డి, పుల్లయ్య, సుధాకరు, గంగన్న,వెంకటలక్ష్మి,లక్ష్మిదేవి, బద్రి,పవన్ కుమార్, బాలప్ప, నాగేంద్ర, మారుతి,నాగరాజు,పెద్దన్న తదితిరులు పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

I, BHARATHAMMA @ D.BHARATHAMMA W/o Late DASEGOWD, aged about 37 years, Resident of Karikera Village, Gudibanda Mandal, Sri Satya Sai Dist. My originally name is BHARATHAMMA and as per Adhar Card my name is D.BHARATHAMMA. I further submit both of my names i.e. **BHARATHAMMA @ D.BHARATHAMMA** are one and same belongs to my name only.

**పాసుపుస్తకం పోయినది**

నా పేరు మాదాసు నారాయణస్వామి S/o పుప్పయ్య, దేవరపల్లి గ్రామం, పామిడి మండలం, అనంతపురం జిల్లా. నా పేరు మీద అక్కాజంపల్లి పొలం సర్వే నెంబరు : 75 ఎ1, 2.26 ఎకరములు విస్తీర్ణం గల పొలం ఖాతా నెంబరు 345 కలదు. ఇటీవల పామిడిలో జరిగిన విత్తన వేరుశనగ పంపిణీ సమయంలో పట్టాదారు పాసుపుస్తకం పోయినది. కావున నా పట్టాదారు పాసుపుస్తకం ఎవరికైనా దొరికిన యెడల 9000874772 నెంబరుకు తెలియజేయగలరు.

# ఒక్క ఛాన్స్ అన్నాడు మోసం చేశాడు - టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ బండారు శ్రావణిశ్రీ


కరపత్రాలను పంపిణీ చేస్తున్న బండారు శ్రావణిశ్రీ

శింగనమల, డిసెంబర్ 6 ప్రభాతవార్త

ఒక్క ఛాన్స్ అన్నాడు మోసం చేశాడు.. మోసకారి జగన్‌ను ఇంటికి పంపాలి, అని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ బండారు శ్రావణిశ్రీ పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని సలకం చెరువు గ్రామంలో బాబుషూరిటీ.. భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో బండారు శ్రావణిశ్రీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో జగన్ చెప్పిన మాటలు ఎన్నికల తర్వాత ఆయన తీసుకుంటన్న నిర్ణయాలు చూస్తుంటే రాష్ట్రంలో ఎవరూ బ్రతకలేని పరిస్థితి నెలకొందన్నారు. ఒక్క ఛాన్స్ అని ఇచ్చినందుకు రాష్ట్ర ప్రజలను మోసం చేశారన్నారు. ప్రజా వ్యతిరేక విధా నాలను అవలంభిస్తున్న జగన్‌కు బుద్ధి చెబుదామని, ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ గుత్తా ఆదినారాయణ, మాజీ జడ్పి టిసి శాలిని, మాజీ ఎంపిపి అమృత, టిడిపి సీనియర్ నాయకులు లాయర్ ఈవ్వర్‌రెడ్డి, మాజీ మండల కన్వీనర్ చితంబర దొర, జిసిబాబు, పెరవలి చిదాన ంద నాయుడు, గుర్రం లక్ష్మినా రాయణ, రహంతుల్లా, రాఘవరె డ్డి, బోయ సత్యనారాయణ, పెద్ద మట్ల గొంది సర్పంచు రమే ష్, పొడరాళ్ల రవీంద్ర, బాబా ఫక్రుద్దీన్, రాజశేఖర్ యాదవ్, శంకర్, గుర్రం లక్ష్మినారాయణ, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# .రైతులకు అండగా వైఎస్ఆర్‌సిపి - సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మనశ్రీరామిరెడ్డి


డ్రిప్పులు, స్ప్రింక్లర్లు పంపిణీ చేస్తున్న బొమ్మనశ్రీరామిరెడ్డి

.శింగనమల, డిసెంబర్ 6 ప్రభాతవార్త

రాష్ట్రంలో వైకాపా అధికరాంలోకి వచ్చాక రైతులకు అన్ని విధాలుగా అండగా ఉందని సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మనశ్రీరామిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని ఇరువెందుల గ్రామంలో డ్రిప్పులు, స్ప్రింక్లర్లు 49 మందికి ఇపిసి, కుమార్ కంపెనీల ద్వారా ప్రభుత్వం మంజూరు చేసిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. జిల్లా కలెక్టర్‌కు, ఎంపి, ఎంపిపి డైరెక్టర్‌కి మా హృదయ పూర్వక అభినందనలు అన్నారు. అనంతరం బొమ్మనశ్రీరామిరెడ్డి మాట్లాడుతూ.. అకాల వర్షాలు కానీ, అతివృష్టితో పంటలు నష్టపోతే రాష్ట్ర ప్రభుత్వం ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం నగదును రైతుల ఖాతాల్లోకి జమా చేస్తోం దన్నారు. లబ్దిదారులు నారాయణ, ఆదినారాయణ, కోనారెడ్డి, నారాయణస్వామి, సుధీర్‌రెడ్డి, నల్లపరెడ్డి, లాల్ శేఖర్, చంద్రశేఖర్ తదితరులు అందుకున్న వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు చెవిరె డ్డి, చితంబర రెడ్డి, నారాయణస్వామి, జె.లో కేష్, శ్రీనివాసులు, సూర్యనారాయణ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రాయలసీమ చిత్రలేఖన పోటీలు

అనంతపురం, డిసెంబర్ 6 ప్రభాతవార్త బ్యూరో

రాయలసీమ ప్రాంత జీవన స్థితిగతులు, సంస్కృతి, ప్రకృతి, సమకాలిన సమస్యల నేపథ్యంగా జరిగే చిత్రలేఖన పో టీలను జయప్రదం చేయాలని రాయలసీమ సాంస్కృతిక వేదిక కన్వీనర్ డాక్టర్ అప్పిరెడ్డి హరినాథరెడ్డి పేర్కొన్నారు. ప్రముఖ సామాజిక ఉద్యమకారులు తిమ్మాపురం బాలకృష్ణారెడ్డి స్మారకంగా నిర్వహిసుత్నా ఈ పోటీలలో విజేతలకు 10వేల రూపాయలు బహుమతులుగా అందిస్తారు. జనవరి 31వ తేదిలోగా 9962544299 వాట్సాప్ నెంబర్‌కు చిత్రాలను పంపాలన్నారు. మరిన్ని వివరాలకు 9963917187 సంప్రదించాలని, నిర్వహక బృంద సభ్యులు రవికుమార్, నాగశేషారెడ్డి, వాసంతి, నిర్మల, లలిత కోరారు.

# అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం

## - ఎమ్మార్పిఎస్ నియోజకవర్గ అధ్యక్షులు రాచేపల్లి పాండు రంగ


అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మార్పిఎస్ నేతలు

శింగనమల, డిసెంబర్ 6 ప్రభాతవార్త

భారత రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్. అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి ఎమ్మార్పిఎస్ నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భ ంగా వారు మాట్లాడుతూ.. అంబేద్కర్ ఆశయా లను కొనసాగిద్దామన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు రాచేపల్లి పాండురంగ, కళాకారుల మండల అధ్యక్షులు భానుప్రకాష్, ఇరువెందుల లక్ష్మన్న, భార్గవ ప్రసాద్, హరి, ఎస్సీ, ఎస్టీ సెల్ పరిరక్షణ సమితి బండారు కుళ్లాయప్ప, ఎమ్మార్పిఎస్ సీనియర్ నాయకు లు శివపురం వెంకటేష్, నియోజకవర్గం ఇన్‌చార్జ్ చిన్న జలాలపురం ఓబులేసు, ఎంఈ ఎఫ్ మల్లికార్జున, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# వెనుకబాటు తనం నుంచి స్వేచ్ఛను కోరుకున్న మహానీయుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్

## ... ఎస్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే వీరాంజినేయులు.


అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న సాకే వీరాంజినేయులు, నాయకులు

అనంతపురం రూరల్, డిసెంబర్06ప్రభాతవార్త:

వెనుకబాటు తనం నుంచి స్వేచ్ఛను కోరుకున్న మహనీయు డు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని ఎస్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే వీరాంజినేయులు తెలిపారు.బుధవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి సంద ర్భంగా నగరంలోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబే ద్కర్ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,రాజ్యాంగ రూపకర్తని ఆయన బాటలోనే కేంద్ర ప్రభుత్వం ముందుకు సాగుతూ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించుందన్నారు. ఈకార్యక్రమ ంలోమారుతి,గంగాధర్, నరేంద్ర,ప్రదీప్, ప్రభాకర్,నారాయణస్వామి,అనిల్,వీరన్న నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తాం ఏపి ఎంఆర్‌పిఎస్ నాయకులు.


అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఏపి ఎంఆర్‌పిఎస్ నాయకులు

అనంతపురం రూరల్, డిసెంబర్ 06 ప్రభాతవార్త:

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయా లను కొనసాగిస్తామని ఏపి ఎంఆర్ పిఎస్ రాయలసీమ జిల్లా అధ్యక్షులు యు.రమణ, నాయకులు. సత్యమ య్య, సంజీవులు, రామకృష్ణ, ఫకీరప్ప, రవిరాజ్ తెలిపారు. బుధవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా నగరంలోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భం గా వారు మా ట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, రాజ్యాంగ రూపకర్తని ఆయన బాటలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముందుకు సాగుతూ రాష్ట్రంను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నరన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తాం

## - వర్ధంతి వేడుకల్లో వక్తలు


అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న నాయకులు

బుక్కరాయసముద్రం, డిశంబర్ 6 ప్రభాతవార్త

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తామని జడ్పిటీసీ నీలం భాస్కర్,మేజరు పంచాయితీ సర్పంచు పార్వతి, ఎస్సీ సెల్ మండల కన్వీనరు వరికూటి కాటమయ్య,ఎస్టీసెల్ అధ్యక్షులు సాకే లక్ష్మినారాయణ, రోటరీపురం గంగరాజు అన్నారు. బుదవారం అంబేద్కర్ వర్ధంతి సందర్భంగ బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగ వారు మాట్లడుతూ రాజ్యాంగంలో ప్రవేశపెట్టిన రిజర్వేషన్ల వల్ల ఎస్సీ,ఎస్టీ,బిసి,మైనార్టీ వారికి రాజకీయాల్లో వార్డుమెంబర్ నుండి పార్లమెంటు వరకు అనేక పదవులు చేపట్టారని గుర్తుచేశారు.ఆయన కళలు గన్న ఆశయాలను కొనసాగిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు బహుజన అభివృద్ధి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాచేపల్లి నాగభూషణ,కేకే అగ్రహారం మాజీ సర్పంచు నారాయణ,డీలరు ఆది,నీల కంఠ, తదితిరులు పాల్గొన్నారు.

# ప్రతిభను వెలికి తీసే వేదిక ఆడుదాం ఆంధ్ర క్రీడ

## - ఎంపిపి చిట్రెడ్డి జయలక్ష్మి సత్యనారాయణరెడ్డి

రాప్తాడు, డిసెంబర్ 6 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో బుధవారం ఎంపిడిఓ సాల్మాన్‌రాజ్, ఎంఈఓ మల్లికార్జున ఆధ్వర్యంలో ఆడుదాం ఆంధ్ర క్రీడ కిట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపిపి చిట్రెడ్డి జయలక్ష్మి సత్యనారాయణరెడ్డి, జడ్పిటిసి హైమావతి, మండల కన్వీనర్ జూటూరు శేఖర్ హాజరయ్యారు. ఈసంరద్భంగా ఆడుదాం ఆంధ్ర పోస్టర్‌ను కార్యదర్శిలు రమణారెడ్డి తదితరులు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. క్రీడలను గుర్తించి అవగాహన కల్పించి రిజిస్ట్రేషన్ చేశారు.

# బర్త్‌డే బేబీ నేహాశెట్టి

అందంతో పాటు తన నటనతో ప్రేక్షకుల్ని మెప్పిస్తోంది యంగ్ టాలెంటెడ్ హీరోయిన్ నేహాశెట్టి. డీజే టిల్లు సినిమాతో టాలీవుడ్‌లో సూపర్‌హిట్ అందుకుంది.. ఈ సినిమాలో రాధికగా నేహాశెట్టి పెర్ఫామెన్స్ ఆడియెన్స్‌ను ఆకట్టుకుంది.. డీజే టిల్లు సక్సెస్‌ను తన తర్వాత సినిమాలు



బెదరులంక 2012, రూల్స్ రంజన్ తో కొనసాగించింది ఈ భామ.. రూల్స్ రంజన్ సినిమాలో సమ్మోహనుడా..సాంగ్ చాట్ బస్టర్ అయ్యింది.. నేహాశెట్టి డ్యాన్సింగ్ టాలెంట్ చూపించిందీపా... తెలుగులో చేసిన మూడు సినిమాలు వరుసగా హిట్ కావటంతో నేహాశెట్టి హ్యాపెనింగ్ హీరోయిన్‌గా ఎదిగింది... అందుకే గ్లామర్ ప్లస్ పెర్ఫామెన్స్‌కు స్కోప్ ఉన్న హీరోయిన్ కావాలనుకునే హీరోస్, డైరెక్టర్స్ నేహాశెట్టినే ప్రిఫేర్ చేస్తున్నారు.. హీరో విశ్వక్‌సేన్ తో కలిసి నేహాశెట్టి నటించిన గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి సినిమా త్వరలో విడుదల కానుంది.. సితార ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ నిర్మిస్తుననంన ఈసినిమాకు కృష్ణచైతన్య దర్శకత్వం వహించారు. ఆడియెన్స్ నుంచి దక్కుతున్న ఆదరణ, టాలీవుడ్ తనపై పెట్టుకున్న నమ్మకంతో క్రేజీ లైనప్ చేసుకుంటోందీ భామ.

# రవితేజ 'ఈగల్' మాస్ ఆంథమ్

మాస్ మహారాజా రవితేజ తాజా యాక్షన్ ఎంటర్‌టైనర్ ఈగల్... కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో టాలీవుడ్ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై తెరకెక్కింది.



ఈచిత్రం వచ్చే ఏడాదిలో విడుదల కానున్న సినిమాల్లో ఒకటి... టీజర్ విడుదలైన తర్వాత క్రేజ్ నెక్స్ట్ లెవల్‌కు చేరుకుంది. ఇపుడు మేకర్స్ మ్యూజిక్ ప్రమోషన్స్‌ను స్టార్ట్ చేశారు.. గ్రామీణ పండుగ వేడుకలు జరుపుకుంటున్న గ్రామస్థులత కూడిన రూరల్ బ్యాక్‌డ్రాప్‌లో ఆడు మచ్చా పాటను ఊరమాస్ ఆంథమ్‌గా కంపోజ్ చేశారు దావ్‌జాంద్.. రవితేజ తన గెటప్, డ్రెస్సింగ్ స్టైల్ పరంగా విభిన్నంగా మాస్‌గా కన్పించారు.. నల్లచొక్కా, ధోతి ధరించి మెడలో రుద్రాక్ష మాలతో పూర్తిగా కొత్త అవతార్‌లో ఆకట్టుకున్నారు. ఆయన మల్టిపుల్ షేడ్స్ ఉన్న పాత్రలో నటిస్తున్నారు... అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్‌గా నటిసోతనంది. కావ్య థాపర్ మరో హీరోయిన్. నవదీప్, మధుబాల ఇతర ముఖ్య పాత్రల్లోకన్పించనున్నారు..కార్తీక్ ఘట్టమనేని ఎడిటింగ్, దర్శకత్వం వహించిన ఈ చిత్రానికి మణిబాబు కరణంతో పాటు దర్శకుడు స్వయంగా స్క్రీన్‌ప్లే అందించారు. టీజీ విశ్వప్రసాద్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. వివేక్ కూచిభొట్ల సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. సంక్రాంతి కానుకగా జనవరి 13న థియేటర్లలో విడుదల కానుంది.




# రష్మిక 'ది గర్ల్‌ఫ్రెండ్'

నేషనల్ క్రష్ రష్మిక మందన్న లీడ్‌రోల్‌లో గీతా ఆర్ట్స్, మాస్ మూవీ మేకర్స్ ధీరజ్ మొగిలినేని ఎంటర్‌టైన్‌మెంట్ నిర్మాణంలో రాహుల్‌రవీంద్ర డైరెక్టు చేస్తున్న ది గర్ల్‌ఫ్రెండ్ మూవీ రెగ్యులర్ షూటింగ్‌ను ప్రారంభించారు.. తాజాగా హైదరాబాద్‌లో షూటింగ్ ప్రారంభమైంది.. ఈసినిమాను ప్రముఖన నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్, మాస్ మూవీ మేకర్స్, ధీరజ్



మొగిలినేని ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.. దర్శకుడు రాహుల్ రవీంద్రన్ రూపొందిస్తున్నారు.. విద్య కొప్పినీడి , ధీరజ్ మొగలినేని నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ఈచిత్రం రెగ్యులర్ షూటింగ్ తాజాగా హైదరాబాద్‌లో ప్రారంభమైంది.. సెట్‌లో అడుగుపెట్టిన హీరోయిన్ రష్మికకు దర్శకుడు రాహుల్ నిర్మాతలు ఎస్‌కెఎన్, ధీరజ్ మొగలినేని, వెల్‌కమ్ చెప్పారు.. 20 రోజులపాటు సాగే ఈ షెడ్యూల్‌లో రష్మికతోపాటు కీలక నటీనటులు పాల్గొంటారు.. వైవిధ్యమైన ప్రేమకథా చిత్రంగా రూపొందుతోంది..

# వెరీ హ్యాపీ ఫిల్మ్: నాని

నాచురల్ స్టార్ నాని తాజా చిత్రం హాయ్ నాన్న.. మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటించింది. శ్రుతిహాసన్ ప్రత్యేక పాత్రలో అలరించనున్నారు ఈచిత్రం ఈనెల 7న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. ఈనేపథ్యంలో నాని మీడియాతో మాట్లాడారు.



**ప్రమోషన్స్‌లో కన్నడ హీరో శివరాజ్‌కుమార్‌ను కలిశారు కదా.. ఏం మాట్లాడారు?**

సరదాగా జనరల్ టాపిక్స్ ..సినిమాల గురించి మాట్లాడుకున్నాం.. ఆయన ఒకసారి మనం ఇద్దరం కలిసి ఒక పాటకు డ్యాన్స్ చేస్తే బావుంటుందని ఫోన్‌చేశారు.. కానీ అది కుదరలేదు.. అలాంటిది కుదిరితే.. చేద్దామని అనుకున్నాం.. ఆయన ఇప్పటి వరకు దాదాపు 136 సినిమాలు చేశారట... మా జనరేషన్‌లో అలాంటి నెంబర్‌ను టచ్ చేయలేమని చెప్పాను (నవ్వుతూ)

**హాయ్ నాన్న విషయంలో చాలా ఎమోషనల్‌గా కన్పిస్తున్నారు.. ఇందులో ఎమోషనల్ ఘాడత ఉంటుందా?**

హాయ్ నాన్న చాలా హ్యాపీ ఫిల్మ్.. జెర్సీ చూసి బయటకు వచ్చినపుడు ప్రేక్షకుల్లో ఒక రకమైన ఎమోషన్ ఉంటుంది.. కానీ హాయ్‌నాన్నకిమాత్రం ప్రేక్షకులునవ్వులతో బయటకు వస్తారు. ఈ ఆనందంలోనే మనసుని హత్తుకునే ఎమోషన్ హై ఉంటుంది..

**హాయ్ నాన్న కథ విన్నపుడు మిమ్మల్ని ఆకట్టుకున్న అంశం ఏంటి?**

దర్శకుడు శౌరుయన్ ఈ కథచెప్పినపుడు చాలా హై ఇచ్చింది.. యాక్షన్ సినిమాల్లో ఒకరకమైన ఎనర్జీ ఉంటుంది.. యానిమల్‌తో సహా ఈ ఏడాది వచ్చిన చాలా యాక్షన్ చిత్రాలు కావాల్సిన దానికంటే ఎక్కువగానే స్పైసీ పంచాయి.. అయితే స్పైసీ తర్వాత స్వీట్ క్లేవింగ్ ఉంటుంది.. ఆ స్వీట్‌ను ఇచ్చే సినిమాలే లేవు. హాయ్ నాన్న ఆ లోటుని తీరుస్తుంది.. ఈ ఏడాదిఅన్ని ఐటమ్స్ పెట్టారు కానీ, ముగించే ఐటెంగా నేనుపెడతా.. (నవ్వుతూ)

**ఈచిత్రంపై కచ్చితంగా కాన్ఫిడెంట్‌గాకన్పిస్తున్నారు.?**

అది హాయ్‌నాన్న కంటెంట్ ఇచ్చిన నమ్మకం. ఏదైనా సినిమానుచూసినపుడు అది నచ్చితే మొదట సోషల్‌మీడియాలో సినిమాను అభినందిస్తూపోస్ట్ పెడతాను.. తాజాగా వచ్చిన యానిమల్‌కు కూడా అలా చేశాను. అది ఒక ప్రేక్షకుడిగా నా అనుభూతి.. హాయ్ నాన్నను ఒక ప్రేక్షకుడిగా చూసినపుడు అదే గొప్ప అనుభూతి కల్గించింది. అదే ఈ నమ్మకాన్ని ఇచ్చింది.

# కుటుంబ సమేతంగా చూడదగ్గ చిత్రం

నితిన్ , శ్రీలీల జంటగా నటించిన చిత్రం ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్.. ఈసినిమాకు వక్కంతం వంశీ దర్శకుడు.. శ్రేష్ఠ మూవీస్, రుచిర ఎంటర్‌టైన్‌మెంట్స్, ఆదిత్య ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై ఎన్.సుధాకర్‌రెడ్డి , నిఖితారెడ్డి నిర్మించారు. రాజ్‌కుమార్ ఆకేళ్ల సమర్పకులుగా ఉన్నారు. ఈమూవీ డిసెంబర్ 8న ప్రేక్షకులముందుకు రాబోతోంది.. ఈనేపథ్యంలో హీరో నితిన్ మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే..

రెండున్నరేళ్ల క్రితం వక్కంతం వంశీ, ఈ కథ లైన్ చెప్పారు...ఆ తర్వాత స్క్రిప్టుగా మారటానికి టైంపట్టింది.. గత ఏడాది ఈ మూవీ షూటింగ్ ప్రారంభమైంది.. నా గత సినిమా సరిగ్గా ఆడకపోవటంతో ఈ ప్రాజెక్టు మీద నేను ఎకునకవగా ఫోకస్ పెట్టాను.. ఈమూవీలోని ప్రతి సీన్, డైలాగ్ వక్కంతం వంశీ గారే రాశారు..



ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్.. చిత్రం పూర్తిగా వినోదాత్మకంగా ఉంటుంది.. జూనియర్ ఆర్టిస్టు క్యారెక్టర్ పోషించాను.. అలా అనివారికి ఉండే కష్టాలను చూపించ లేదు.. ఇపుడు ఆ కష్టాలనుచూపించినా జనాలను చూడరు.. ఎవరి కష్టాలు వారికే ఉన్నాయి... ఈ మూవీ పూర్తిగా ఎంటర్‌టైన్‌మెంట్ మోడ్‌లోనే ఉంటుంది.. ఈమూవీలో స్క్రీన్‌ప్లే కొత్తగా ఉంటుంది.. హీరో క్యారెక్టరైజేషన్ చాలా డిఫరెంట్‌గా ఉంటుంది.. ఇప్పటి వరకు వంశీ రాసిన క్యారెక్టర్లలో ఈ క్యారెక్టర్ ది బెస్ట్ అనిచెప్పొచ్చు.. ఇందులో ఫాదర్ అండ్ సన్ సెంటిమెంట్ కాకుండా ఫాదర్ అండ్ సన్ ఎంటర్‌టైన్‌మెంట్ ఉంటుంది. కథ కొత్తది కాకపోయినా పాయింట్ కొత్తగా ఉంటుంది.. మేకింగత్, స్క్రీన్‌ప్లే కొత్తగా ఉంటుంది.. ఇలాంటి ఫుల్ లెంగ్త్ ఎంటర్‌టైన్‌మెంట్ సినిమా ఈసినిమా ఈ మధ్యకాలంలో రాలేదని మా అభిప్రాయం.. ఆ భర్తీని ఇపుడు ఈసినిమా ఫిల్ చేస్తుంది.. కుటుంబమంతా చూడదగ్గ వినోదాత్మక చిత్రంఆ ఉంటుంది. ఓ కమర్షియల్ సినిమా లో హీరోయిన్ పాత్ర ఎలా ఉంటుందో.. శ్రీలీల పాత్ర ఉంటుంది. రాజశేఖర్ గారి పాత్ర సెకండాఫ్‌లో ఉంటుంది.. అయన వచ్చాకేసినిమా నెక్స్ట్ లెవల్‌కు వెళుతుంది.. నాగవంశీగారితో నాకు మంచి సాన్నిహిత్యం ఉంది.. అందుకే ట్విట్టర్‌లో అలా సంభాషించుకుంటాం... నెక్స్ట్ వారి బ్యానర్‌లో ఓసినిమా చేస్తున్నాను.

# 'ఉపేంద్ర గాడి అడ్డా' సక్సెస్ మీట్

కంచర్ల ఉపేంద్ర హీరోగా, సావిత్రి కృష్ణ హీరోయిన్‌గా, ఆర్యన్ సుభాన్ ఎస్‌కె దర్శకత్వంలో ఎస్‌ఎస్‌ఎల్‌ఎస్ క్రియేషన్స్ పతాకంపై కంచర్ల అచ్యుతరావు నిర్మించిన చిత్రం ఉపేంద్ర గాడి అడ్డా.. ఈచిత్రం సక్సెస్‌మీట్‌ను హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్స్‌లో నిర్వహించారు.. నిర్మాత కంచర్ల అచ్యుతరావు మాట్లాడుతూ, మా బ్యానర్‌పై నిర్మించిన ఉపేంద్రగాడి అడ్డా చిత్రాన్ని ఆదరించిన ప్రేక్షకులకు ధన్యవాదాలు అన్నారు.. ఈ బ్యానర్‌పై భవిష్యత్‌లో రాబోయే చిత్రాలుకూడ కచ్చితంగా కంటెంట్ ప్రధానంగానే ఉంటాయన్నారు. కంటెంట్ లేకుండా మేం ప్రేక్షకుల ముందుకు రామని అన్నారు. మా బ్యానర్‌పై వచ్చే ప్రతి సినిమా మెసేజ్ ఓరియెంటెడ్‌గానే ఉంటాయన్నారు. త్వరలోనే ఈసినిమా ద్వారా వచ్చిన లాభాలను సేవా కార్యక్రమాలకు వినియోగిస్తామన్నారు.. ఉపేంద్ర గాడి అడ్డాను తమిళ, మలయాళ భాషల్లో విడుదల చేయబోతున్నామని తెలిపారు. తుఫాన్ పోగానే చెన్నైలో భారీఎత్తున మీడియా సమావేశం పెట్టి ప్రమోషన్ చేస్తామన్నారు.. అలాగే




హిందీలో కూడ విడుదల చేయటానికి హక్కులు అడిగారని అన్నారు.. కార్యక్రమంలో హీరో ఉపేంద్ర మాట్లాడుతూ, నేను హీరోగా కెరీర్ స్టార్ట్ చేసినపుడు మా నాన్నగారు , ఆయన బృందం అండగా నిలిచారన్నారు.. నేను హీరోగా ప్రేక్షకులకు , డైరెక్టుగా కనెక్ట్ కావటంతో అందరూ నన్ను గుర్తుపట్టి అభినందించటం చాల సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో చిత్ర దర్శకుడు అర్యన్ సుభాన్, హీరోయిన్ సావిత్రి కృష్ణ తదితరులు మాట్లాడారు.

# చేగువేరా బయోపిక్.. 'చే' రిలీజ్ డేట్

క్యూబా పోరాటయోధుడు చేగువేరా.. జీవిత చరిత్ర ఆధారంగా తెరకెక్కిన చిత్రం చే... ప్రపంచంలోనే తొలిసారి భారతీయ చలనచిత్ర పరిశ్రమలో రూపొందిన చేగువేరా బయోపిక్ ఇది.. నవ ఉదయం సమర్పణలో నేచర్ ఆర్ట్స్ బ్యానర్‌పై బిఆర్ సభావత్ నాయక్ టైటిల్ రోల్ పోషిస్తూ దర్శకత్వం వహించారు.. సూర్య, బాబు, దేవేంద్ర సంయుక్తంగా నిర్మించారు.. ఈమూవీలో లావణ్య సమీరా, పూల సిద్దేశ్వర్, కార్తీక్ నూనె, వినోద్ ,పసల ఉమామహేశ్వర్ కీలకపాత్రల్లో నటించారు.. రవిశంకర్ సంగీతం అందించారు.. సెన్సార్ పూర్తిచేసుకుని యుబైఎ సర్టిఫికెట్ అందుకుంది.. వీరాంజనేయ పిక్చర్స్ ద్వారా 100కు పైగా థియేటర్లలో విడుదలకు సిద్ధమైంది.. చే మూవీ ఫస్టలుక్ రిలీజ్ చేసిన చేగువీరా కూతురు డాక్టర్ అలైదా గువేరా.. ఈమూవీ ట్రైలర్, టీజర్‌ను చూసి యూనిట్‌ను అభినందించారు. హీరో, దర్శకుడు బిఆర్ సభావత్ నాయక్ మాట్లాడారు.. పవర్‌స్టార్ పవన్‌కళ్యాణ్ ఆరాధించే విప్లవ వీరుడు, యువత స్ఫూర్తి దాయుడు చేగువేరా జీవిత



చరిత్రను సినిమాగా తెరకెక్కించటం గర్వంగా ఫీలవుతున్నానని అన్నారు. ఆయన చేసిన పోరాటాలను, త్యాగాలను ఈచిత్రంలో చూపించామని తెలిపారు.. అప్పటి పరిస్థితులకు అద్దంపట్టే విధంగా చాలా జాగ్రత్తలు తీసుకుని, ఎక్కువ కాంప్రమైజ్ కాకుండా ఈసినిమాను రూపొందించినట్టు తెలిపారు. ఈమూవీ పోస్టర్‌ను స్వయంగా చేగువేరా కూతురు డాక్టర్ అలైదా గువేరా విడుదల చేయటం గర్వంగా ఉందన్నారు. అంతేకాదుసంతోషంగా ఉందన్నారు.. ఇప్పటికే రిలీజ్ అయిన టీజర్‌కు విశేష స్పందన వస్తుండటం చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రమోషన్‌లో భాగంగా కాలేజీలకు వెళ్లినపుడు యువత నుంచి మంచి స్పందన వచ్చిందన్నారు.. సినిమాపై మరింత నమ్మకం కల్గిందనాననరు. వీరాంజనేయ పిక్చర్స్ సంస్థ ద్వారా 100కు పైగా థియేటర్లలో డిసెంబర్ 15న విడుదల చేస్తున్నట్టు తెలిపారు.

# మనసుకు హాయినిచ్చే మ్యూజిక్

నాచురల్ స్టార్ నాని హెల్సమ్ ఫీల్‌గుడ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ హాయ్ నాన్న... వైర ఎంటర్‌టైన్‌మెంట్ తొలి ప్రొడక్షన్ వెంచర్‌గా రూపొందిన ఈచిత్రంతో శౌర్యున్ దర్శకుడిగా పరిచయం అవుతునాననరు.. ఇందులో మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటించింది.. శ్రుతిహాసన్ కీలకపాత్రలో కన్పించనున్నారు.. బేబీ కియారా ఖన్నా మరో కీలకపాత్రలో నటించింది.. ఈచిత్రాన్ని మోహన్ చెరుకూరి, డాక్టర్ విజయేందర్‌రెడ్డి తీగల నిర్మించారు.. ఈచిత్రం ఈనెల 7వతేదీన విడుదల కానుంది.. ఈ నేపథ్యంలో సంగీత దర్శకుడు అబ్దుల్ వహాబ్ మీడియాతో మాట్లాడారు.

**తెలుగులో చేసిన తొలి చిత్రంతోనే ఇక్కడ చాలా మంచి పేరు తెచ్చుకున్నారు. ఈ ఆదరణ ఎలా అన్పిస్తోంది?**



చాలా ఆనందంగా ఉంది.. అయితే ఇంకా చాలా నేర్చుకోవాలి... ప్రతి సినిమా ఒక పరీక్షే.. ప్రతి సినిమా ఒక లెర్నింగ్ ఎక్స్‌పీరియన్స్.. ఇంకా కొత్తగా ఎక్స్‌ప్లోర్ చేయాలి.. హాయ్ నాన్న చిత్రం నన్ను నేను ఎక్స్‌ప్లోర్ చేసుకోవటానికి తోడ్పడింది.

**దర్శన, సమయమా...ఈరెండు పాటలకు చాలా మంది పోలికలు తీసుకొస్తునాననరు..దీని గురించి;?**

ఈ పోలిక తీసుకురావటం సహజమ.. ఎందుకంటే దర్శన, సమయమా... .ఈ రెండు పాటల మొదటి నోట్ ఒకేలా ఉంటుంది.. కానీ దర్శన.. కంటే క్లాసిక్ కంపోజిషన్ సమయంలో విన్పిస్తుంది.. అయితే ఆడియెన్స్ చాలా తెలివిగా, అప్‌డేట్‌గా ఉంటారు.. దర్శన..తో పోలిక పెట్టటం ఆనందమే.. రెండు పాటలు వైరల్ అయ్యాయి..

**నిరంతరం కొత్త ట్యూన్స్ ఇవ్వటం కోసం ఏమైనా జాగ్రతలు తీసుకున్నారా?**

నా వరకూ.. దర్శకుడు విజన్‌ను ఫాలో అవుతాను.. హాయ్ నాన్న విషయానికొస్తే.. నేను మా మ్యూజిక్ టీం దర్శకుడు శౌర్యున్‌కి ఏం కావాలో అది ఇవ్వటానికే ప్రయత్నించాం... హాయ్ నాన్న వెరీ సాఫ్ట్ రొమాంటిక్ మూవీ.. సంగీతం కూడా అంతే సాఫ్ట్‌గా ఉంటుంది.. మీరు బాగా పరిశీలిస్తే.. హాయ్ నాన్నలో లైటింగ్ విజువల్స్ మ్యూజిక్ ఇవన్నీ.. చాలా ఆహ్లాదకరంగా మనసుకి ప్రశాంత ఇచ్చేలా ఉంటాయి.

**ఈ మధ్యకాలంలో పాటల్లో చరణాలు ఉండటం లేదు కదా.. దీనిపై మీ అభిప్రాయం?**

ఇది పూర్తిగా దర్శకుడు చేతిలో ఉంటుంది.. హాయ్ నాన్న సినిమా గురించి చెప్పాలంటే.. లాస్ట్ వీక్ వర్క్ పూర్తిచేసినప్పటికీ ఇంకా ఈసినిమా హ్యాంగోవర్ లోనే ఉన్నాను.. దర్శకుడు పాటల్ని అద్భుతంగా ప్రజెంట్ చేశారు.. సినిమా చూసినపుడు నేనే సర్‌ప్రైజ్ అయ్యాను.. పల్లవి ఒక చోట, చరణం మనకు సర్‌ప్రైజ్ ఇచ్చేలా మరో చోట చాలా అద్భుతంగా కుదిర్చారు.. సమయమా.. పాట శైలి చాలా భిన్నంగా ఉంటుంది...

**హాయ్ నాన్న చూసినపుడు ఎలా అన్పించింది?**

వంది వందశాతం నమ్మకంతో చెబుతున్నా.. ప్రేక్షకులకు చాలా కొత్తఅనుభూతిని ఇచ్చే చిత్రమిది.. తెలుగు ప్రేక్షకులు విభిన్నమైన చిత్రాలనుచూస్తారు... ఇక్కడ చాలా గొప్ప కథలు వచ్చాయి. అందులో హాయ్ నాన్న కూడ తనకంటూ ఒక ముద్ర వేసుకుంటుంది... నానిగారి నటన అద్భుతంగా ఉంటుంది.. నాని గారిని నాచురల్‌స్టార్ అని ఎందుకు పిలుస్తారో ఈసినిమా చూసిన తర్వాత అర్థమైంది..

**కొత్తగా చేస్తున్న చిత్రాలు?**

శర్వానంద్‌గారు, శ్రీరాం ఆదిత్య సినిమాకు చేస్తున్నాను.. అలాగే రష్మిక మందన్న గారి గర్ల్ ఫ్రెండ్ చిత్రానికి పనిచేస్తున్నాను.